RNI.No. APTEL/2014/57702 Estd.: 2000 www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 10 || సంచిక : 168 || గుంటూరు || శనివారం,నవంబర్ 30, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12

## అరేబియా సముద్ర జలాల్లో 500 కిలోల డ్రగ్స్ స్వాధీనం

- శ్రీలంక జెండాతో కూడిన రెండు ఫిషింగ్ బోట్లలో అక్రమంగా తరలిస్తున్న డ్రగ్స్
- భారత్ - శ్రీలంక నౌకాదళాలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో 500 కిలోల డ్రగ్స్ స్వాధీనం
- సీజ్ చేసిన డ్రగ్స్‌ను శ్రీలంకకు అప్పగించినట్లు వెల్లడి



## ప్రభుత్వ ఏర్పాటుపై సానుకూల చర్చలు..

- రెండు రోజుల్లో సీఎంపై నిర్ణయం : ఏక్‌నాథ్ షిండే
- మిత్రపక్షాల మధ్య మంచి సమన్వయం ఉంది
- త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడి
- మహారాష్ట్రలో సీఎంతో సహా అత్యధికంగా 43 మంది మంత్రులను నియమించుకునే వీలుంటుంది.






## ఎన్నికల ఫలితాలు ఓ సవాల్

- ఐక్యంగా పార్టీని బలోపేతం చేయాలి: ఖర్గే దిశానిర్దేశం
- పార్టీ బలంగా ఉంటేనే వ్యక్తులు బలంగా ఉంటారు
- సంస్థాగతంగా కింది స్థాయి నుంచి పార్టీని బలపోతం చేయాలి
- జాతీయ సమస్యలే కాకుండా, రాష్ట్ర స్థాయి సమస్యలను కూడా ఎజెండా తీసుకుని పార్టీ పోరాటం సాగించాలి
- ఎన్నికలకు ఏడాదికి ముందే సన్నాహాలు చేసుకోవాలి
- విజయాలకు నూతన పద్ధతులను అవలభించాయి

# స్వర్ణాంధ్ర విజన్-2047

- విజన్ డాక్యుమెంట్‌పై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష
- స్వర్ణాంధ్ర విజన్ 2047కు సంబంధించిన విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణకు చర్యలు
- రాష్ట్రంతో పాటు జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయి వరకు అభివృద్ధి కోసం ఈ విజన్ డాక్యుమెంట్



**అమరావతి**

అక్షర క్రమంలోనే కాదు.. అభివృద్ధిలో సైతం దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రపథాన నిలిపేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులోభాగంగా స్వర్ణాంధ్ర విజన్ 2047కు సంబంధించిన విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణకు చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం అమరావతిలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ విజన్ డాక్యుమెంట్‌రూపకల్పనపై ఈ సందర్భంగా కీలక అంశాలను చర్చించారు. గత అసెంబ్లీ సమావేశాల్లో స్వర్ణాంధ్ర విజన్-2047 డ్రాఫ్ట్ డాక్యుమెంట్‌ను శాసనసభ ద్వారా ప్రభుత్వం ప్రజల ముందు

## అందుకు వైఎస్ జగన్‌కి ఆస్కార్ ఇవ్వాలి

- దమ్ముంటే ఆయన సవాల్‌ను స్వీకరించాలి.. షర్మిల ఆసక్తికర ట్వీట్!
- మరోసారి సెకీ ఒప్పందం విషయమై 'ఎక్స్' వేదికగా జగన్‌పై షర్మిల విమర్శలు
- అబద్ధాలను అందంగా అల్లడంలో మాజీ సీఎంకు ఆస్కార్ ఇవ్వాలని ఎద్దేవా
- అదానీ వల్ల ఆర్థికంగా లబ్ధి పొందలేదని బైబిల్ మీద ప్రమాణం చేయాలంటూ సవాల్

**అమరావతి**

మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. అబద్ధాలను అందంగా అల్లడంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌కి ఆస్కార్ అవార్డు ఇవ్వాలని షర్మిల వ్యాఖ్యానించారు. శాలువాలు, సన్మానాలు, అవార్డులు కోరుకొనే ముందు జగన్ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. "2021 మే నెలలో సెకీ వేసిన వేలంలో యూనిట్ ధర గరిష్టంగా రూ.2.14 పైసలు ఉంటే, తమరు రూ 2.49 పైసలకు కొన్నందుకు శాలువాలు కప్పాలా ? అదానీ వద్ద గుజరాత్ రాష్ట్రం యూనిట్ ధర రూ 1.99 పైసలకే కొంటే.. అదే కంపెనీ నుంచి 50 పైసలు ఎక్కువ పెట్టి, రూ.2.49 పైసలకు కొన్నందుకు మీకు సన్మానాలు చేయాలా? అదానీతో



## ఏపీలో కూటమిపై వ్యతిరేకత మొదలైంది

- ప్రజల తరపున పోరాటం చేయాలని శ్రేణులకు వైఎస్ జగన్ పిలుపు
- అబద్ధాల హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను ఇబ్బందులపాలు చేస్తున్న టీడీపీ వైనాన్ని ఎండగట్టాలని
- ఆరు నెలల్లోనే వైసీపీ పాలనను, కూటమి పాలనను ప్రజలు బేరీజు వేసుకుంటున్నారు.
- ప్రభుత్వాన్ని విమర్శించే వారిపై తప్పుడు కేసులు పెడుతూ జైలుకు పంపుతున్నారు
- వైసీపీ పాలన అందించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలు చర్చించుకుంటున్నారు
- ప్రతి బుధ, గురువారాలు కార్యకర్తలతో భేటీ!

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ అధ్వాన్న పాలనపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని, నాయకులు, కార్యకర్తలు ప్రజల తరపున పోరాటం చేయాలని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. అబద్దాల హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను ఇబ్బం దులపాలు చేస్తున్న టీడీపీ వైనాన్ని ఎండ గట్టాలని సూచించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా నాయకులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి హామీలపై నాయకులను నిలదీయాలని సూచించారు. ఆరునెలల కాలంలోనే వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని





## జనవరి నుంచీ రాజధానిలో పనులు ప్రారంభం

- మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ
- ఈఎస్ఐ ఆసుపత్రితో పాటు మెడికల్ కాలేజీ ఏర్పాటుకు 20 ఎకరాలు కేటాయింపునకు సబ్ కమిటీ ఆమోదం
- సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్స్ అండ్ డిజైన్‌కు 5 ఎకరాలు
- ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీకి 0.8 ఎకరాలు

## 'ఆప్'తో పొత్తుకు నో

- ఒంటరి పోరుకు కాంగ్రెస్ నిర్ణయం
- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ
- ఏ పార్టీతోనూ పొత్తులుండవని స్పష్టం
- ఎన్నికల అనంతరమే ముఖ్యమంత్రి ఎవరనే దానిపై కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నిర్ణయం

## గంజాయికి ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారింది

- కాకినాడ పోర్టులో పవన్ తనిఖీలు
- అధికారులు నాకు సహకరించడం లేదు- పవన్ కళ్యాణ్
- ఎదురుగా షిప్‌లో చిన్న చిన్న షిప్ నుంచి సరుకులు దింపుతూ ఎగుమతి చేస్తున్నారు
- నేను తనిఖీకి వచ్చే సమయంలో ఎస్పీ సెలవుపై వెళ్లడం అనుమానం కలిగిస్తోంది
- కాకినాడ పోర్టును తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**కాకినాడ**

గంజాయికి ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారిందని, కాకినాడ పోర్టులోకి వెళ్లి స్టెల్లా అనే ఓడను పరిశీలించేందుకు వెళ్తే తనకు అధికారులు సహకరించలేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎదురుగా షిప్ లో చిన్న చిన్న షిప్ నుంచి సరుకులు దింపుతూ ఎగుమతి చేస్తున్నారని పేర్కొన్నారు. పోర్టులో ఎగుమతి ఎలా జరుగుతుంది, ఎవరు చేస్తున్నారని అడిగితే తమకు నో అబ్జెక్షన్

# సంపాదకీయం

## భారతీయ ఒక రూపాయి నోటు చరిత్ర

భారత దేశంలో ఒక్క రూపాయి నోటు ముద్రణ ఎప్పుడు జరిగిందో తెలుసా వందేళ్ల క్రితం బ్రిటీష్ ఇండియాలో మొదటిసారి రూపాయి నోటును ప్రవేశపెట్టారు. నవంబర్ 30, 1917న తొలి రూపాయి నోటును బ్రిటీష్ పాలకులు విడుదల చేశారని రికార్డులు చెబుతున్నాయి. 1917 నుంచి 2017 మధ్య 125 రకాల విభిన్న నోట్లను ప్రాచుర్యంలోకి వచ్చాయి. దీని డిజైన్‌ను కూడా 28సార్లు మార్చారు. సంస్కృత పదమైన రూప్యకం నుండి రూపాయి వచ్చింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో రూపాయిని రూపాయి, రూపీ, రుపయ్యా అని పలుకుతారు. అస్సామీ, బెంగాలీ భాషల్లో మాత్రం రూపాయిని టాకా అని పిలుస్తారు. రూపాయికి వంద పైసలు. బ్రిటిషు వారి కాలంలో రూపాయికి 16 అణాలు. 1957లో రూపాయికి 100 పైసలుగా నిర్ధారించి, ఈ పైసలను నయా (హిందీలో "కొత్త") పైసలుగా పిలిచారు. భారతీయ కరెన్సీలో తొలిసారిగా వచ్చిన నోటు ఇదే. ఇంగ్లాండ్‌లో ఈ నోటును తొలిసారిగా ముద్రించారు. వాస్తవానికి1877లో షిర్కార్ పేరిట కశ్మీర్లో రూపాయి నోటు జారీ చేశారు. తొట్ట తొలి రూపాయి నోటును 30 /11 / 1917న మార్కెట్లోకి ప్రవేశపెట్టారు. దానిపై "%× జూతీశీఎఱంవ్ శీ జుఖుం%" అని రాశారు. అప్పటి బ్రిటీష్ పాలకుడు ఐదో కింగ్ జార్జ్ ఫొటో నోటుపై ఒక వైపున ఉండేది. తొలి రూపాయి నోటుపై ఎంఎంఎస్ గుబ్బే, ఏసీ మాక్‌వాట్టర్స్, హెచ్ డెన్నింగ్ అనే ముగ్గురు బ్రిటన్ ఆర్థిక కార్యదర్శుల సంతకాలు ఉండేవి. తెలుగు, ఉర్దూ సహా మొత్తం 8 భాషల్లో 'ఒక రూపాయి' అని నోటుకు మరోవైపు ముద్రించేవారు. నిజాం రాజ్యంలో 1919లో రూపాయి నోటును విడుదల చేశారు. తర్వాత 1943, 1946 లోనూ వీటిని నైజాం మార్కెట్లో ప్రవేశపెట్టారు. స్వాతంత్ర్యం తర్వాత తొలి రూపాయి నోటును 1948లో జారీ చేశారు. దానిపై మలయాళం మినహా 8 భారతీయ భాషల్లో వన్ రూపీ అని రాశారు. ఈ నోటు పరిమాణం, రంగు కూడా అంతకు ముందు నోట్ల కంటే విభిన్నంగా ఉండేవి. 1956లో కేరళ రాష్ట్రం ఏర్పాటయ్యాక రూపాయి నోటు మీద మలయాళం భాషను కూడా చేర్చారు. 1948 నుంచి 60 రకాల రూపాయి నోట్లు, వేర్వేరు సీరియల్ నంబర్లతో దర్శనం ఇచ్చాయి.

1949 వరకూ పాకిస్థాన్‌లోనూ రూపాయి నోటు చలామణిలో ఉండేది. నాటి ఆర్థిక కార్యదర్శి కేఆర్కే మీనన్ సంతకం చేసిన ఈ నోటు మీద బ్లాక్ ప్రింట్ వేసి పాక్‌లో చలామణి చేసేవారు. తర్వాత 1949లో వీటిని రద్దు చేశారు. 1949లో కొత్త డిజైన్ ప్రవేశపెట్టారు. దీనిపై అశోకుడి సార్‌నాథ్ స్తూపంపై ఉన్న నాలుగు సింహాల గుర్తును ముద్రించారు. దీన్నే మరుసటి ఏడాది భారత అధికారిక చిహ్నంగా ప్రకటించారు. 1969లో గాంధీ స్మారకంగా రూపాయి నోటు మీద ఆయన చిత్రాన్ని ఉంచారు. 1970 వరకూ భారత కరెన్సీని దుబాయ్, బహ్రెయిన్, మస్కట్, ఒమన్ లాంటి పర్షియన్, గల్ఫ్ దేశాల్లో ఉపయోగించేవారు. భారతదేశంలో అధికారక మారక ద్రవ్యంగా ఉపయోగించే వివిధ ద్రవ్య నోట్లలో ఒక రూపాయి నోటుకి ఒక ప్రత్యేకత ఉంది. భారతదేశంలో ఉపయోగించే ఒక రూపాయి నోటు మీద తప్ప, మిగతా అన్ని ద్రవ్య మారక నోట్లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ముద్రించబడి ఉంటే ఒక రూపాయి నోటుపై మాత్రం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అని ముద్రించబడి ఉంటుంది. అలాగే రూపాయి నోటు మీద తప్ప, మిగతా నోట్లపై రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంతకం ఉంటే ఒక రూపాయి నోటు పై సెక్రటరీ, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ సంతకం ఉంటుంది. రెండు రూపాయలు లేదా అంతకన్నా ఎక్కువ విలువగల కరెన్సీ నోట్లు భారత రిజర్వ్ బ్యాంక్ ఆధీనంలోకి రాగా ఒక రూపాయి నోట్లు భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధీనంలో ఉంటాయి. రూపాయి నోటుపై ఒక రూపాయి అని తెలియజేసేలా రూపాయి నోటుకు ఒక వైపున (వెనుకవైపున) ఒక లేబుల్ గా భారతీయ భాషలలోని ముఖ్యమైన భాషలలో "ఒక రూపాయ" అని ముద్రించబడి ఉంటుంది. రూపాయి నోటు ముద్రితమైన తొలినాళ్ళలో "ఒక రూపాయ" అని వివిధ భాషలలో తెలియజేసే ఈ లేబుల్ పై తక్కువ భాషలలో ముద్రితమవగా, 1994 లో ముద్రణ నిలిపి వేసే నాటికి 13 భాషలకు చేరుకుంది. రూపాయి నోట్ పై 1994 నాటికి ప్రత్యేక లేబుల్ పై ఒక రూపాయ అని చూపించే భాషలు 13, అయితే ఈ లేబుల్ లో అంతర్జాతీయ భాష అయిన ఇంగ్లీషు కనిపించదు, దీనిలో భారతీయ భాషలు మాత్రమే ఉంటాయి. కానీ మొత్తం మీద చూస్తే ఇంగ్లీషు అక్షరాలలో వ్రాసిన "%నాచీజు =ఖూజుజు%" అనే అక్షరాలే హైలెట్ గా ఉంటాయి. రూపాయి నోటు యొక్క భాషల పలక మీద "ఒక రూపాయ" అని వ్రాయబడిన (వ్రాయబడుతున్న) భారతీయ భాషలు - 1.అస్సామీ, 2.బెంగాలీ, 3.గుజరాతీ, 4.కన్నడ, 5.కాశ్మీరీ, 6.కొంకణి, 7.మలయాళం, 8.మరాఠీ, 9.నేపాలీ, 10.ఒరియా, 11.పంజాబీ, 12.సంస్కృతం, 13.తమిళం, 14.తెలుగు, 15.ఉర్దూ (ఈ భాషలు ఇంగ్లీషు అక్షరమాల అనుసరించి అక్షర క్రమంలో కూర్చబడినవి, వీటిలో కొంకణి, నేపాలీ భాషలు కొత్తగా చేర్చ బడ్డాయి. కేంద్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉంటే వెంటనే రూపాయి నోట్లను ముద్రించి లోటు బడ్జెట్ నుంచి గట్టెక్కడానికి అధికారాన్ని కల్పించారు. ఈ నోట్ల ముద్రణ వ్యయం రోజురోజుకు పెరిగి పోవడంతో 1994 నుంచి నోట్ల ముద్రణ నిలిచిపోయింది. దాదాపు 20 ఏళ్ళ తరువాత 2015 లో భారత ప్రభుత్వం మళ్లీ రూపాయి నోటును ముద్రించి చెలామణిలోకి తీసుకొచ్చింది. 2015లో ముద్రించ బడిన ఈ కొత్త నోటుపై కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శి రాజీవ్ మెహ్రిషి సంతకం ఉంటుంది. ఈ నోటును 2015 మార్చి 6 న రాజస్థాన్ లోని నాథ్ ద్వారా వద్ద గల శ్రీనాథ్‌జీ ఆలయంలో విడుదల చేశారు. ఈ నోటుకు వాటర్ మార్క్ సంకేతంగా "సత్యమేవ జయతే" అనే అక్షరాలు లేని అశోక స్తంభాన్ని ఉపయోగించారు.

నోటు మధ్యలో అంతరంగా అంకెతో పాటు కుడి వైపున దేవనాగరి లిపిలో ముద్రించబడిన "భారత్" అనే అక్షరాలు పైకి కనిపించవు. ఈ నోటును ప్రధానంగా గులాబి, ఆకుపచ్చ రంగులతో రూపొందించారు. ఈ కొత్త రూపాయి నోటు 110 మైక్రాన్ల మందంతో ఉంటుంది. చాలా మందికి పాతనోట్లను దాచుకునే అలవాటు ఉంటుంది. 1985లో వచ్చిన ఒక రూపాయి నోటును రూ. 2.75 లక్షలకు వేలం పాటలో సొంతం చేసుకున్నారు. మరికొందరైతే ఒక రూపాయి నోట్లు ఉన్న వందకట్ట కోసం రూ. 15వేలు కూడా చెల్లించారు. 2017 జనవరి 21న ఒక రూపాయి నోటును వేలం వేయగా రూ. 2.27 లక్షలు పలికింది. 2017, ఏప్రిల్ ఒకటిన రూ. 1.5 లక్షలకు, 2009 అక్టోబరులో రూ. 1.3 లక్షలకు సొంతం చేసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు.

# రుచులకు లొంగితే ఆసుపత్రి పాలు కావడమే..!

శారీరక ఆరోగ్యంతోనే మానసిక ఉల్లాసం సిద్ధిస్తుందని మనకు తెలుసు. శారీరక ఆరోగ్య సంరక్షణకు అనేక పద్ధతులను, జీవన విధానాలను అలవర్చుకుంటున్నాం. శారీరక వ్యాయామం, యోగాప్రాణాయామాలను నిత్య దినచర్యల్లో భాగం చేసుకుంటున్నాం. శారీరక మానసిక ఆరోగ్య సిద్ధికి మనం తీసుకునే ఆహారం కూడా ప్రధాన భూమికలను నిర్వహిస్తున్నాయని తెలుసు కోవాలి. నిత్యం పోషకాహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో నిరాహార లేదా ఉపవాసాలను దీక్షగా పాటించడం కూడా అంత కన్న ఉత్తమం. మన ఆరోగ్య సౌభాగ్యాలను కాపాడాలనే సదుద్దేశంతో మన సనాతన ధర్మం దేవుడి పూజలో భాగంగా వారానికి కనీసం ఒక రోజు ఉపవాసం లేదా నిరాహార దీక్షలో ఉండేలా సూచించింది. బరువు పెరగడం, జీవనశైలి వ్యాధుల బారిన పడడానికి ప్రధాన కారణాలుగా విచక్షణ మరిచి తిండి తినడం, అదుపు తప్పి ఫాస్ట్ ఫుడ్స్ లేదా జంక్ ఫుడ్స్ తీసుకోవడం లాంటివి దోహదపడుతున్నాయని తెలుసుకోవాలి.

ఆహారపు అలవాట్లే ఆరోగ్య ప్రదాతలు:

బరువును అదుపులో పెట్టుకోవడం, కొవ్వును కరిగించడం, శారీరక ఆరోగ్యానికి పునాదులు వేయడం, ప్రమాదకర ఆహారపు అలవాట్లు లాంటి అంశాల పట్ల అవగాహన కల్పించడానికి మన కర్తవ్యం కావాలి. మూఢనమ్మకాలకు మంగళం పాడుతూ సంపూర్ణ శారీరక, మానసిక ఆరోగ్యాల పరిరక్షణకు వారానికి ఒక సారి నిరాహార లేదా ఉపవాసాలను పాటించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. శరీర సానుకూలత (బాడీ పాసిటివిటి) సూత్రాలు, పరిమిత ఆహారం తీసుకునే నియమాలను పాటించడం మన జీవనశైలిలా భాగం చేసుకోవాలి. "అసబద్ధ ఆహారపు అలవాట్ల కట్టడితో నిన్ను నువ్వు కాపాడుకోవడం" అనబడే అంశాన్ని గుర్తుంచుకోవాలి. ఉపవాస దీక్షలతో పలు వ్యాధులు కట్టడి చేయబడి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ వేదిక ఉపయుక్తం అవుతున్నది.

ప్రతికూల ఆహార అలవాట్లు విషతుల్యం:

విచక్షణారహిత ఆహారపు అలవాట్లు విషతుల్యమని, మనం తీసుకునే ఆహారమే మనకు ఆరోగ్య ప్రదాతలని, కృత్రిమ అందాల వేటలలో అసంబద్ధ ఆహారపు అలవాట్ల చేసుకోవడం లాంటి విషయాలను ప్రజలకు అవగాహన కల్పించాలి. మనం తిన్న ఆహారం మనకు అవసర శక్తిని, చైతన్యాన్ని, పోషకాలను అందించాలి. "మన ఆరోగ్యం మన చేతుల్లోనే, మన ఆరోగ్యం మన కంచంలోనే" అనే నినాదాలను నిత్యం స్మరణ చేసుకోవాలి. 'పరిపూర్ణ ఆరోగ్య సిద్ధికి పరిమిత సమతుల ఆహారం' అనే సూక్తిని సదా గుర్తుంచుకోవాలి. "నిన్ను నువ్వు ప్రేమించడం అంటే ఏం తినాలి, ఎంత తినాలి, ఎప్పుడు తినాలి, ఎప్పుడు మానాలి" అనే విషయాలను అర్థం చేసుకొని ఆచరించడమే. ఆహారపు అలవాట్లు అదుపు తప్పితే స్థూలకాయం, రోగాలకు ఆహ్వానం, సైజ్ పెరిగి ఆత్మన్యూనత లాంటి అనారోగ్యాలు మనల్ని ఆక్రమిస్తాయి. అసంబద్ధ ఆహారపు రుచులకు లొంగితే మన శరీరం అనారోగ్యాల బారిన పడుతుంది.

నిరాహార లేదా ఉపవాసాల ప్రయోజనాలు:


మన ఇంట్లో పిల్లలకు, యువతకు సరైన ఆహారపు అలవాట్లను అందించడం పెద్దల కనీస బాధ్యత. అసాధారణ, ప్రతికూల శరీర మార్పులకు పునాది మనం నిత్యం తీసుకునే ఆహారమే అని గమనిస్తూ నిరాహార లేదా ఉపవాస క్రమశిక్షణలు పాటిస్తూ మన ఆరోగ్య పరిరక్షణకు బాటలు వేసుకుందాం. క్రమశిక్షణతో ఉపవాసాలు పాటిస్తే గ్లూకోజ్ నియంత్రణ, ఇన్సులిన్ అదుపు, జీవక్రియ ఆరోగ్యం, గుండె ఆరోగ్యం, బరువు అదుపు, దీర్ఘాయువు, మెదడు ఆరోగ్యం, వాపులు తగ్గడం, హార్మోన్ నియంత్రణ, బిపీ అదుపు, చెడు కొలెస్టరాల్ స్థాయి తగ్గుదల, ఒత్తిడి నియంత్రణ, వృద్ధాప్య నియంత్రణ, క్యాన్సర్ కట్టడి, సానుకూల జీర్ణ క్రియ, థైరాయిడ్ రుగ్మతల కట్టడి, సరళ సుస్థిర జీవన యాత్రలు లాంటి ప్రయోజనాలు కలుగుతాయి.

ఎప్పుడూ తింటేనే కాదు ఉపవాసం ఉంటే కూడా ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలుసుకుందాం, పరిమిత మోతాదులో పోషకాహారం మాత్రమే తీసుకుందాం. క్రమం తప్పకుండా ఉపవాసాలు పాటిస్తూ మన శరీరానికి ఉపశమనం, విశ్రాంతులను బహుకరిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# నవయుగ వైతాళికుడు గురజాడ

నవీన యుగపు వైతాళికుడు, మహాకవి, తెలుగు జాతికి భాష, సాహిత్య రంగంలో అత్యాధునిక, అభ్యుదయ మార్గాన్ని చూపించిన మహా మనీషి గురజాడ అప్పా రావు. దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్...అన్న అద్భుత గీతం దేశభక్తిని పెంచినా, 'కన్యాశు ల్కం"నాటకం ద్వారా సమాజంలో చిన్నతనపు చేష్టలను ప్రజల ముందుంచినా అది గుర జాడకే చెల్లింది. ఆయన అత్యంత ఆధునికునిగా, రచనలు అన్నిం టిలో పాత బూజును దులిపి, కొత్తదనం అందించే యత్నమే జరిగింది. గురజాడ తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీ కారులలో ఒకరు, హేతువాది. 19 వ శతాబ్దంలోను, 20 వ శతాబ్ది మొదటి దశకం లోనూ ప్రజలందరికీ అర్థమయ్యే జీవ భాషలో చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందు తున్నాయి. "అభ్యుదయ కవితా పితామహుడు" అని బిరుదు పొందిన అప్పారావు, తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యుడు. అతనుకు "కవి శేఖర" అనే బిరుదు కూడా ఉంది. గురజాడ అప్పారావు విశాఖ జిల్లా, రాయవరం (ఎలమంచిలి) లో, మేనమామ ఇంట్లో 1862 సెప్టెంబరు 21న, వెంకట రామ దాసు, కౌసల్యమ్మ దంపతులకు జన్మించారు. గురజాడ అప్పారావు కుటుంబం వారి తాతల కాలంలో కృష్ణా జిల్లా గురజాడ గ్రామం నుండి విశాఖ మండలానికి వలస వచ్చింది. అప్పారావు తండ్రి విజయనగరం సంస్థానంలో పేష్కారుగా, రెవిన్యూ సూపర్వైజరు గాను, ఖిలేదారు గానూ పని చేసారు. తన పదవ ఏట వరకు అప్పారావు చీపురుపల్లిలో చదువు కున్నారు. తర్వాత తండ్రి మరణిం చడంతో, విజయ నగరానికి వెళ్ళారు. ఇక్కడ చాల పేదరికంలో వారాలు చేసుకుంటూ చదువు కొన సాగించారు. ఈ సమయంలో అప్పటి ఎమ్.ఆర్.కాలేజి ప్రిన్సిపాల్ చంద్రశేఖర శాస్త్రి చేరదీసి ఉండ డానికి చోటిచ్చారు. 1882లో మెట్రిక్యులేషను పూర్తిచేసి, తర్వాత 1884లో ఎఫ్. ఎ చేసారు. ఇదే సంవత్సరంలో ఏం.ఆర్. హైస్కూలులో టీచరుగా చేరారు. విజయ నగరంలో బి.ఏ చదువు తున్నపుడు వాడుక భాషా ఉద్యమ నాయకుడు గిడుగు రామమూర్తి ఆయనకు సహాధ్యాయి. వారిద్దరూ ప్రాణ స్నేహితులు. 1885లో అప్పారావు అప్పల నరసమ్మను వివాహం చేసుకున్నారు. ముగ్గురు సంతానం – ఇద్దరు కుమార్తెలూ, ఒక కుమారుడు కలిగారు. అప్పటి కళింగ రాజ్యంగా పేరుపొందిన విజయ నగరంలోనే అప్పారావు నివసించారు. విజయనగర సంస్థాన పూసపాటి గజపతి రాజులతో అతనుకు మంచి సంబంధాలు ఉండేవి. 1887లో విజయనగరం కాంగ్రెస్ పార్టీ సమావేశంలో అతను మొదట ప్రసంగించారు. ఇదే సమయంలో సాంఘిక సేవకై విశాఖ వాలంటరీ సర్వీసులో చేరారు. 1889లో ఆనంద గజపతి డిబేటింగ్ క్లబ్బుకు ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఇదే సమయంలో తమ్ముడు శ్యామలరావుతో కలిసి ఆంగ్లంలో పద్యాలు రాసారు. వీరు రాసిన ఆంగ్ల పద్యం సారంగధర, ఇండియన్ లీషర్ అవర్లో చదివి నప్పుడు అందరూ మెచ్చు కున్నారు. అప్పుడే కలకత్తాలో



ఉన్న రీస్ అండ్ రోయిట్ ప్రచురణకర్త శ్రీ శంభుచంద్ర ముఖర్జీ విని, అప్పా రావును తెలుగులో రచన చేయడానికి ప్రోత్సహించారు. ఆంగ్లంలో యెంత గొప్పగా వ్రాసినా అది పర భాషేనని, తన మాతృ భాషలో ఇంకా గొప్పగా వ్రాయగలరని ప్రోత్సహించాడు. ఇండియన్ లీషర్ అవర్ ఎడిటరు గుండుకుర్తి వెంకట రమణయ్య కూడా ప్రోత్సహించాడు. 1891లో విజయనగర సంస్థానంలో సంస్థాన శాసన పరిశోధకునిగా గురజాడ నియామకం పొందారు. 1897లో మహారాజా ఆనంద గజపతి చిన్న వ్యాధితో కాలం మృతి చెందాక, మహారాణి అప్పల కొండమాంబకు వ్యక్తిగత కార్యదర్శిగా, 1884లో మహారాజా కాలేజి వారి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా, 1886లో డిప్యూటీ కలెక్టరు ఆఫీసులో హెడ్ క్లర్కుగా, 1887లో కళాశాలలో అధ్యాపకునిగా, 1886లో రాజా వారి ఆస్థానంలో, 1911లో మద్రాసు యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ స్టడీస్‌లో సభ్యునిగా విధులు నిర్వర్తించారు. గిడుగు రామమూర్తితో కలిసి వాడుక భాషా వ్యాప్తికి ఉద్యమించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కన్యా శుల్కము నాటకాన్ని 1890 ప్రాంతాల్లో పూర్తి వాడుక భాషలో రచించారు. ఆ రోజుల్లో ప్రబలంగా వున్న కన్యా శుల్కము, వేశ్యా వృత్తి వంటి దురాచారాలపై విమర్శ ఈ నాటకానికి కథావస్తువు. 1892లో నాటకపు తొలి ప్రదర్శన జరిగింది. 1897లో కన్యా శుల్కము తొలి కూర్పును మహారాజా ఆనంద గజపతికి అంకితమిచ్చారు. ఇప్పుడు మనకు దొరుకుతున్న కన్యాశుల్కము రెండవ కూర్పును 1909లో రచించారు. 1892లో గురజాడ కన్యా శుల్కము నాటకాన్ని తొలిసారిగా ప్రదర్శించారు. మొదటి ప్రదర్శనకే ఎంతో పేరు వచ్చింది. దీనితో సాహిత్యంలో వాడుక భాష ప్రయోగానికి ఒక రకంగా నాంది పలికింది. సాంఘిక ఉపయోగంతో పాటు రసజ్ఞుల ఆనందానికి కూడా వాడుక భాష వాడవచ్చని ఈ నాటకం నిరూపించింది. దీని విజయంతో, అప్పారావు ఈ ఆలోచన సరళిని అవలంబించి ఇతర సాహిత్య కర్తలను వెదక సాగారు. ఈ సరళికి అతని చిన్ననాటి స్నేహితుడు చీపురు పల్లిలో తన సహాధ్యాయి అయిన గిడుగు రామమూర్తి ముఖ్యుడు. 20వ శతాబ్ది తొలి నాళ్ళలో జరిగిన వ్యవహారిక భాషోద్యమంలో గురజాడ అప్పారావు గిడుగు రామమూర్తి పంతులుతో కలిసి పోరాటం సలిపారు. వారిద్దరూ కలిసి పత్రికల్లో, సభల్లో, మద్రాసు విశ్వ విద్యాలయంలో గ్రాంథిక భాషా వాదులతో అలసట ఎరగకుండా తల పడ్డారు. గిడుగు వాదనా బలానికి, గురజాడ రచనా శక్తి వ్యావహారిక భాషోద్యమానికి వినియోగ పడ్డాయి. వాడుక భాష ప్రయోగానికి వ్యతిరేకి అయిన కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి కూడా ఈ నాటకం సాహితీ విలువలను ప్రశంసించడంతో అప్పారావుకు ఎంతో పేరు వచ్చింది. 1896లో "ప్రకాశిక", అన్న పత్రికను మొదలు పెట్టారు. 1897లో కన్యాశుల్కాన్ని వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, మద్రాసు వారు ప్రచురించారు. 1909లో కన్యా శుల్కం తిరగ రాసారు. 1910లో రాసిన "దేశమును ప్రేమించు మన్నా", అనే దేశభక్తి గీతం ఎంతో ప్రసిద్ధి పొందింది. 1911లో మద్రాసు విశ్వ విద్యాలయం బోర్డు అఫ్ స్టడీస్లో నియమించ బడ్డారు. అదే సంవత్సరంలో, స్నేహితులతో కలిసి ఆంధ్ర సాహిత్య పరిషత్తు ప్రారంభించారు. 1913లో అప్పారావు పదవీ విరమణ చేసారు. అప్పటి నుండి అనా రోగ్యంతో బాధ పడేవారు. ఇదే సమయంలో మద్రాస్ విశ్వ విద్యాలయం వారు "ఫెలో"తో గౌరవించారు. చివరికి, 53 సంవత్సరాల వయసులో 1915 నవంబర్ 30 న గురజాడ మరణించారు. ఆయన రచించిన కన్యాశు ల్కం నాడు వీధి వీధినా నాటక రూపంలో మారు మ్రోగిపోయింది. సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబ నేపథ్యంలో పుట్టి పెరిగిన వ్యక్తిగా, స్త్రీల స్థితిపై సహానుభూతిని చూపటం గురజాడకు సహజమైన పరిణామం. అతి బాల్య వివాహాలూ, నిర్బంధ వైధవ్యాలూ, అతి కఠినమైన నైతిక చట్రాలూ, ఆర్థిక పరాధీనతలతో నలిగి పోతున్న ఆ స్త్రీలకు మద్దతుగా నిలవటాన్ని తన ప్రధాన కర్తవ్యంగా స్వీకరించింది ఆయన సాహిత్యం ముఖ్యంగా కన్యా శుల్కం. 125 ఏళ్ల తర్వాత కూడా నేటికీ రంగ స్థలానికి వన్నెలు తెస్తూనే ఉంది. 'పుత్తడి బొమ్మ పూర్ణమ్మ' గేయ తరంగం మనుషుల మెదళ్లలో దూరి ఆలోచనలు రేకెత్తించింది. 'దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్' అంటూ కొత్త నిర్వచనమిచ్చిన తేజోమూర్తి... 'మంచి అన్నది మాల అయితే ఆ మాల నేనవుతా' అని అంటరాని తనంపై కత్తిదూసిన మానవతా మూర్తి గురజాడ! ఆయన రచనల్లోని పాత్రలు ఒక్కొక్కటి ఒక్కో సంచలనం. తెలుగు నాట సాహితీ విప్లవ ప్రకంపనలు సృష్టించిన శ్రీశ్రీ అంతటి వారే... 'నా అడుగుజాడ గురజాడ' అన్నారు.

"గురజాడ 1915 లో చనిపోలేదు. అప్పుడే ఆయన జీవించడం ప్రారంభించారు" – దేవులపల్లి "కృష్ణశాస్త్రి... నాదృష్టిలో కవిత్రయమంటే తిక్కన, వేమన, గురజాడ"! – శ్రీశ్రీ...

ప్రాచీన భారతీయ సాహిత్యం నుంచి, పాశ్చాత్య సాహిత్యంతో లోతైన పరిచయం దాకా విస్తరించిన అధ్యయనం గురజాడది. ఫ్రెంచ్ విప్లవాన్నీ, సాహిత్యాన్నీ గురించిన అవగాహన, ఇతర దేశాల్లో జరుగుతున్న ప్రజాస్వామిక రాజకీయోద్యమాల గురించి తెలుసుకోవటమూ ఆయన దృష్టిని విశాలం చేశాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# శివ పూజకు ఉద్దిష్టమైనది మాస శివరాత్రి

మాస శివ రాత్రి ప్రతి నెలా వచ్చే శివుని పండుగ. శివుని జన్మ తిథిని అనుసరించి ప్రతి నెలా కృష్ణ పక్షం చతుర్దశి నాడు ఆ భోళా శంకరుని ఉద్దేశించి చేసుకునే పూజ. ఈ రోజున ఉపవాసం, ప్రదక్షిణాలు ప్రత్యేకముగా, విశిష్టముగా ఉంటాయి. చంద్రమా మనసో జాతః అని పెద్దలు చెపుతూ ఉంటారు. అంటే చంద్రుడు మన మనస్సుకు కారకుడు. చంద్రుడు క్షీణ దశలో ఉన్నప్పుడు కేతువు ప్రభావము ఎక్కువగా ఉంటుంది. అందుకే ఆ చంద్రుడిని తల పైన పెట్టుకున్న చంద్రశేఖరుని శరణు వేడడం సదాచారం. ఓం నమఃశ్శివాయ అనే పంచాక్షరీ మహా మంత్రం యజుర్వేదం రుద్రాధ్యాయం లోనిది. 'న, మ, శి, వ, య. మంత్రం' 'ఓం' కారంతో ప్రారంభం అవుతుంది. ఓం... మహాబీజాక్షరం. 'న' అనేది భగవంతునిలోని కాంతిని తెలియ చేస్తున్న ఈ పంచాక్షరాలను పంచభూతాలు అని కూడా అంటారు. న అంటే భూమి, మ అంటే నీరు, శి అంటే నిప్పు, వ అంటే గాలి, య అంటే ఆకాశం అని ఈ మంత్రంలో ఉన్న అక్షరాలకు నిర్వచనం చెప్పారు. ఈ మంత్రోచ్చారణ పంచ భూతాల సంబంధంగా చెపుతారు. న అంటే భూమి, మ అంటే నీరు, శి అంటే నిప్పు, వ అంటే గాలి, య అంటే ఆకాశం అని ఈ మంత్రంలో ఉన్న అక్షరాలకు వివరణ ఇచ్చారు. మానవ శరీరం పంచభూతాత్మకం. నమశ్శివాయ అనే అయిదు అక్షరాలను పలికినప్పుడు పంచ భూతాలతో నిండిన శరీరం శుభ్రమవుతుంది. ఒక్కో అక్షరం ఒక్కో భూతాన్ని శుభ్రం చేస్తుంది. 'న' భూమికి సంబంధించిన భాగాలను, 'మ' నీటికి సంబంధించిన భాగాలను, 'శి' అగ్నికి సంబంధించిన భాగాలను, 'వ' గాలికి సంబంధించిన భాగాలను, 'య' ఆకాశానికి సంబంధించిన భాగాలను పరిశుభ్రం చేస్తాయి. భోళా శంకరుడు అభిషేక ప్రియుడు నాలుగు చుక్కల నీరు పోసి, మూడు దళాలు ఉన్న బిల్వ దళం మనసారా పెడితే సంతోషించి వరాలనిచ్చే వరదుడు. శివభక్తుడైన సౌనంద గణేశ ముని ఒకసారి యమ లోకానికి వెళ్లగా యమధర్మరాజు ఆయనను సత్కరించి, వచ్చిన కారణమేమిటని అడిగాడు. తాను యమలోకం లోని విశేషాలను చూడడానికి వచ్చినట్లు ముని చెప్పారు. దీంతో తన లోకంలో నరక యాతనలు అనుభవిస్తున్న పాపాత్ములను యముడు ఆ మునికి చూపించాడు. వారి పరిస్థితికి జాలిపడిన ఆ మహర్షి.. ఓ జనులారా! ఇది 'ఓం నమశ్శివాయ' అనే మంత్రం దీనిని ఉచ్చరిస్తే మీ యాతనలు పటాపంచలవుతాయని తెలిపారు. ముని చెప్పగా వారంతా పంచాక్షరిని జపించారు. దీంతో వారికి నరక విముక్తి లభించి, అంతా కైలాసం చేరుకున్నారట. అధికార గర్వముతో దుర్వాస మహర్షిని అవమానించిన దేవేంద్రుడు ఆ మహానుభావుని శాప కారణంగా తన సమస్త సంపదలు సముద్రం పాలు అవ్వడం చూస్తూ ఉండి పోయాడు. మందర పర్వతమును కవ్వముగా, వాసుకిని తాడుగా చేసుకుని క్షీర సాగరమును మధించినప్పుడు ముందుగా లోకాలన్నిటినీ భస్మం చేస్తుందా అని అనిపించేలా ఉగ్రతతో హాలాహలం పుట్టింది. అమ్మవారి అనుమతి తీసుకుని ఆ లోకాధారుడు ఆ కాలకూట విషయాన్ని తాను స్వీకరించి లోకాలను కాపాడాడు.



క్షీరసాగర మథనం మరలా కొనసాగేలా చూసాడు. తన లోపల ఉన్న లోకాలకు కష్టం కలగకుండా గొంతులోనే నిలువుకుని శ్రీకంఠుడు, గరళకంఠుడు, నీలకంఠుడు అయ్యాడు. శివుడికి ఈ రోజును ప్రీతి పాత్రమైన రోజున శివుడికి అభిషేకాలు, పూజలు చేయడం వలన కోరిన కోర్కెలు నెరవేరుతాయి అని ప్రతీతి. శివరాత్రి అనగా శివుని జన్మదినం (లింగోద్భవం) అని అర్థం. శివుని జన్మ తిథిని అనుసరించి ప్రతి నెలా జరుపుకునేదే మాస శివరాత్రి. మహాశివుడు లయ కారకుడు. లయానికి (మృత్యువునకు) కారకుడు కేతువు. అమావాస్యకు ముందు వచ్చే చతుర్దశి సమయంలో చంద్రుడు క్షీణించి ఉంటాడు. చంద్రమా మనసో జాతః అనే సిద్ధాంతము ప్రకారము చంద్రుడు క్షీణ దశలో ఉన్నప్పుడూ జీవులపై ఈ కేతు ప్రభావము ఉండటము వలన వారి వారి ఆహారపు అలవాట్లపై ప్రభావము చూపడం వలన జీర్ణశక్తి మందగిస్తుంది. తద్వారా మనస్సు ప్రభావిత మవుతుంది. మాస శివరాత్రి నాడు ఉపవాసము ఉండి, వీలైతే శివాలయ దర్శనం చేసుకొని, శక్తి మేర 3, 5, 11, 18, 21, 54, 108 ఇలా ప్రదక్షిణలు చేయవచ్చు. అదేవిధంగా ఆరోజు ప్రదోష వేళ శివునకు మారేడు దళములతో లేదా కనీసము గంగా జలముతో అభిషేకాది అర్చనలు చేయడము మంచిది. ఇవేమీ చేయడానికి అవకాశములేని వారు, ఆరోగ్యవంతులు, అలాగే గృహములో అశౌచ దోషము లేనివారు ఈ రోజు ఉపవాసము ఉండడం చేయాలి. శివనామ స్మరణ చేస్తూ సాయంకాలం ప్రదోష సమయంలో శివునికి అభిషేకం చేయాలి. అభిషేకానంతరం, బిల్వాష్టోత్తరం చెపుతూ బిల్వ దళాలను శివునికి అర్పించాలి. కనీసం ఉపవాసం ఉండి, సాయం కాలం శివాలయానికి వెళ్ళి దీపారాధన చేసి పంచాక్షరీ మంత్రమైన ఓం నమః శివాయను జపించడం కూడా మంచిది. పన్నెండు మాస శివరాత్రులలో ఏ శివరాత్రికైనా సత్కర్మలుచేయడం వల్ల సత్ఫలితాలు పొందుతారు.

# కాంట్రాక్టు ఉద్యోగులు రాష్ట్ర జేఏసీ కమిటీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం

**-15 రోజుల్లోగ మాకు న్యాయం జరగకపోతే సమ్మెకు వెళ్తామని**
**ఈనెల 18వ తేది రోజు విద్యాశాఖ కమిషనర్ గారికి కూడా సమ్మె నోటీసు**
**-ఇచ్చిన హామీని నెరవేర్చాలని దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు**




వనపర్తి నవంబర్29(వుదయం ప్రతినిధి): ఈరోజు గోపాల్పేట స్థానిక మండల వనరుల కేంద్రం దగ్గర విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు రాష్ట్ర జేఏసీ కమిటీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఈ సందర్భంగా వనపర్తి జేఏసీ ప్రధాన కార్యదర్శి జి చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అప్పటి ప్రతిపక్ష హోదాలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని అది తక్షణం వీలుకాని పక్షంలో వెంటనే పే స్కేల్ అమలు చేస్తామని అప్పటి మా హనుమకొండ దీక్ష శిబిరానికి వచ్చి స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. మరి ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్నప్పటికీ ఏ హామీ కూడా నెరవేరలేదని వెంటనే మాకు మీరు ఇచ్చిన హామీని నెరవేర్చాలని దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నాము. 15 రోజుల్లోగ మాకు న్యాయం జరగకపోతే సమ్మెకు వెళ్తామని ఈనెల 18వ తేది రోజు విద్యాశాఖ కమిషనర్ గారికి కూడా సమ్మె నోటీసు అందజేయడం కూడా జరిగింది. కావున వెంటనే 15 రోజుల తర్వాత ఏ క్షణం నుంచి అయిన సమ్మెలోకి వెళ్తామని అందులో భాగంగానే అన్ని జిల్లాలలో నిరసన కార్యక్రమాలు చేస్తున్నామని, గోపాల్పేట మండల వనరుల కేంద్రంలో కూడా ఈరోజు సమగ్ర శిక్ష ఉద్యోగులు MRC దగ్గర నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వహీద్, శ్రీనాథ్ రమేష్ మోహన్ మండల నాయకులు ఉద్యోగులు రవి ఈశ్వర్ మహేష్ కృష్ణ రమేష్ అరుణ హంసలత స్వర్ణలత నిర్మల మంజుల మెసెంజర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల గణిత ట్యాలెంట్ పరీక్షలో సత్తా చాటిన ముధోల్ జెడ్ పీ ఎస్ ఎస్ పాఠశాల విద్యార్థిని

బాసర నవంబర్ 29 ( వుదయం ప్రతినిధి ) నేడు ముధోల్ మండల పరిధిలో జరిగిన గణితము బాలికల టాలెంట్ పరీక్షలో మా జెడ్ పీ ఎస్ ఎస్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని కుమారి కే గంగ మండల స్థాయిలో మొదటి స్థానాన్ని సంపాదించినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీతా మేడం గారు , మండల విద్యాధికారి రమణారెడ్డి గారు, అమీర్ కుశ్రు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్,గణిత ఉపాధ్యాయురాలు పి. కవిత పాఠశాల ఉపాధ్యాయులు స్వర్ణ లత, అంజుమ్ పర్వీన్ కొక్కుల గంగాధర్ , షాహిదా పర్వీన్ నీరజ కవిత యాదవ్ గార్లు విద్యార్థిని కుమారి గంగా కు శుభాకాంక్షలు తెలిపినారు.



# మాలల సింహగర్జనకు తరలిరండి



శాయంపేట,28 (వుదయం ప్రతినిధి) డిసెంబర్ 1న హైదరాబాదులో జరిగే మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని మాల మహానాడు మండల నాయకులు పిలుపునిచ్చారు. వారు శుక్రవారం మాలల సింహ గర్జనకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేపట్టరాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను భగ్నం చేయాలని కోరారు. మాలల అభ్యున్నతి కోసం జాతి కోసం ప్రతి ఒక్క మాల వ్యక్తి సభకు హాజరు కావాల్సిందిగా కోరారు. కొంతమంది నాయకులు తమ స్వలాభం కోసం వర్గీకరణ అనే అంశాన్ని తెరమీదకి తీసుకొచ్చి కుటిల రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఎస్సీ ఉప కులాలను విడగొట్టి రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్నారని అన్నారు. మండలంలోని మాలలు అందరూ ఏకమై సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బలిజే నరసింహరాములు, కాలేశ్వరం నరసింహ రాములు, కర్ణాకర్, సమ్మయ్య, సురేష్, సాంబరాజు, ప్రతాప్, వెంకట్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# బోనస్ ఇవ్వడం రైతులకు ఎంతో మేలు.. ప్యాక్స్ చైర్మన్ తాళ్లూరి మురళి:





తుంగతుర్తి/ శాలిగౌరారం, నవంబర్ 29(వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం సన్నాలకు (క్వింటాకు) 500 రూపాయలు బోనస్ ఇవ్వడం రైతులకు ఎంతో మేలు జరుగుతున్నదని శాలిగౌరారం మండల ప్యాక్స్ చైర్మన్ తాళ్లూరి మురళి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలలో "రైతు పండుగను" ప్యాక్స్ చైర్మన్ నేతృత్వంలో 28 ,29,30 తేదీలలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ప్యాక్స్ సీఈవో నిమ్మల ఆంజనేయులు తెలిపారు. అనంతరంవిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అర్హులైన 180 మంది రైతులకు (1,09,88,146) ఒక కోటి తొమ్మిది లక్షల 88 వేల 146 రూపాయల రుణమాఫీ జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను త్వరలో ప్రకటించే అవకాశం ఉన్నదని అన్నారు. రైతు బీమా ద్వారా పంట నష్టపోయిన రైతులకు 30 రోజుల్లో బీమా డబ్బులు బదిలీ చేయడం జరుగుతున్నదని , వ్యవసాయ వస్తువులపై జీఎస్టీ తొలగించి రైతులను ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతున్నదని అన్నారు. ప్యాక్స్ ద్వారాఈ వానాకాలం సీజన్ లో 45,000 క్వింటల ధాన్యం కొనుగోలు చేసి రైతుల అకౌంట్ లో డబ్బులు జమ చేయడం జరిగిందని అన్నారు. నేడు(శనివారం) మహబూబ్నగర్ జిల్లా, అమిస్తాపూర్ లో జరిగే "రైతు పండుగ "సభకు స్వచ్ఛందంగా రైతులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఉపాధ్యక్షుడు చామల మహేందర్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి చీనా నాయక్ , సీఈఓ నిమ్మల ఆంజనేయులు, సంఘ సిబ్బంది యారాల పద్మ ,
కర్ణాటి శంకర్, నిమ్మల నరేష్ , సుమన్ , జయరాజు , జోగు శ్రీనివాస్ , భూపతి యాదగిరి,నిర్మల, వీణ , రైతులు గోదాసు భద్రయ్య , కొన్రెడ్డి వేణు గోపాల్ రెడ్డి, బండారు లింగయ్య , నరేష్ , శ్రీనివాస్, శేఖర్ పాల్గొనడం జరిగింది.

# గీతాజయంతి కి రావాలని ఆహ్వాన పత్రిక అందజేత



జన్నారం,నవంబర్ 29(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని రొటీగూడ గ్రామంలో డిసెంబర్ 11న నిర్వహించే గీతా జయంతి కార్యక్రమానికి రావాలని మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లను గీతా ఆశ్రమ గురువు శ్రీహరి మౌన స్వామి కోరారు. శుక్రవారం రోజున లక్షెట్టిపేట పట్టణంలో ఆయనను కలిసి ఆహ్వాన పత్రిక అందజేసారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన కొత్త వెంకటేశ్వర్లను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గీత ధర్మ ప్రచార కేంద్ర కమిటీ సభ్యులు కొంతం శంకరయ్య,కొమరవెల్లి లాలయ్య, కొత్త శ్రీనివాస్,ఉప్పు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# రైతు పండగకు తరలి రావాలి



లింగాల ,నవంబర్29(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది అయినా సందర్భంగా రైతు పండుగ విజయోత్సవాలను నిర్వహించడంలో భాగంగా ఈనెల 30వ తేదీన మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో రైతు పండగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవ్వడం జరుగుతుందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం లింగాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాష్ట్రంలో 10 ఏళ్లుగా పరిపాలించిన పార్టీల రాజకీయ నాయకులు రైతుల రుణమాఫీ చేయకుండా నిర్లక్ష్యంగా వివరించడంతోని ఆ పార్టీ నాయకులకు ప్రజలు రైతులు మేధావులు అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులను అందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కూడా ఈ ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రైతులకు పార్టీ నాయకులు వారికి పూర్తిగా అవగాహన కల్పించి రైతు పండుగ ఉత్సవ సభకు భారీగా తరలి తీసుకువెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ బిల్లు బకాయిపై షార్జా ఏర్ పోర్ట్ లో అరెస్ట్

**సిమ్ కార్డు కేసులో ఇరుక్కున్న గల్ఫ్ కార్మికుడు**
**గల్ఫ్ జైలు నుంచి విడుదల చేయించాలని సీఎం రేవంత్ రెడ్డికి వినతి**
**ఉచిత న్యాయ సహాయం కోసం అడ్వొకేట్ ను నియమించాలని విజ్ఞప్తి**




జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 29( వుదయం ):జిల్లాలోని పెగడపల్లి మండలం నంచెర్ల గ్రామానికి చెందిన సుంకరి శ్రీధర్ ఈనెల 17న హైదరాబాద్ కు వచ్చే క్రమంలో యూఏఈ దేశంలోని షార్జా ఏర్ పోర్ట్ లో ఇమ్మిగ్రేషన్ పోలీసులు అరెస్టు చేసిన సంఘటన జరిగింది.ప్రభుత్వం ద్వారా అడ్వొకేట్ ను నియమించి శ్రీధర్ కు న్యాయ సహాయం (లీగల్ ఎయిడ్) కల్పించాలని అతని తల్లి ప్రమీల సీఎం ఏ. రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె శుక్రవారం హైదరాబాద్ బేగంపేట మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో 'ప్రవాసీ ప్రజావాణి' లో దరఖాస్తు చేశారు. ఆమె వెంట కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, గల్ఫ్ జెఏసి నాయకులు చెన్నమనేని శ్రీనివాస రావు ఉన్నారు. శ్రీధర్ పేరుపై ఉన్న పాత మొబైల్ ఫోన్ సిమ్ కార్డును ఎవరో దుర్వినియోగం చేసి 12,850 దిర్హాంలు (రూ.3 లక్షలు) బిల్ చేయడం వలన ఇబ్బంది తలెత్తిందని అతని తల్లి ప్రమీల వాపోయారు. అమాయకుడైన తన కుమారున్ని షార్జా జైలు నుంచి విడిపించి ఇండియాకు తెప్పించాలని ఆమె సీఎం కు విజ్ఞప్తి చేశారు.

# దీక్ష దివస్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే

జనగామ, ,నవంబర్29(వుదయం ప్రతినిధి): జనగామ జిల్లాలో దీక్ష దివస్ ను పురస్కరించుకొని జనగామ జిల్లా కేంద్రంలో శుక్రవారం నెహ్రూ పార్క్ నుండి ఆర్టీసీ చౌరస్తా వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం ఆర్టీసీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన దీక్షా దివస్ కార్యక్రమం వద్ద తెలంగాణ తల్లి, అమరవీరుల స్థూపం, కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

# రైతు పండుగ విజయవంతం చేయాలి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ

రంగారెడ్డి జిల్లా ,నవంబర్29(వుదయం ప్రతినిధి): శనివారం మహబూబ్ నగర్ జిల్లా నందు నిర్వహిస్తున్న రైతు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలోజిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ తో కలిసి జిల్లా అధికారులతో పలు అంశములపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శనివారం మహబూబ్ నగర్ జిల్లా నందునిర్వహిస్తున్న రైతు పండుగ కార్యక్రమానికి జిల్లాలోని షాద్ నగర్,కల్వకుర్తి నుండి రైతులు, మహిళా రైతులను తీసుకెళుటకు ఏర్పాట్లు చేయాలనిసూచించారు. రైతులకు 95 బస్సులు, మహిళా రైతులకు 45 బస్సులు ఏర్పాటుచేయాలని, ప్రతి బస్సుకు ఒక లైజన్ అధికారి, ఒక కానిస్టేబుల్ ను నియమించాలని తెలిపారు. బస్సులు సమయానికి బయలుదేరే విధంగా ప్రణాళిక రూపొందించుకొవాలని సూచించారు. ప్రతి బస్సులో త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, రైతులకు భోజన వసతి, వారికి కావలసిన సదుపాయాలు చేపట్టాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండ సంబంధిత అధికారులు సమిష్టిగా పని చేయాలని, ప్రత్యేక శ్రద్ధ వహించి బాధ్యతతో పని చేయాలని తెలిపారు.

అనంతరం డిసెంబర్ 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు సంబంధించి జిల్లాలో చేపట్టవలసిన కార్యక్రమాల పైసమావేశం నిర్వహించారు. డిసెంబర్ 1వ తేదీన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్‌స్కూల్స్ రెండో దశకు శంకుస్థాపన చేస్తారని, అందులో భాగంగా విద్యార్థులువ్యాసరచన పోటీలలో పాల్గొనే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ



నుండి 8వ తేది వరకు "%జవీ% కప్" క్రీడా కార్యక్రమాలు జరుగుతాయని అందుకు సంబంధించిన ఏర్పాట్లు చూడాలని సంబంధిత అధికారులకుసూచించారు. డిసెంబరు 2వ తేదీన 16 నర్సింగ్ కళాశాలలు మరియు 28 పారామెడికల్‌సంస్థల ప్రారంభోత్సవం, 213 అంబులెన్స్‌లు, 33 ట్రాన్స్‌జెండర్ క్లినిక్‌లప్రారంభం, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులను ట్రాఫిక్ వాలంటీర్లుగా చేర్చే పైలట్ ప్రాజెక్ట్ ను చేపట్టడం జరుగుతుందని, జిల్లాలో నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత ఆర్డీఓ, వైద్య అధికారికి ఆదేశించారు. డిసెంబర్ 3వ తేదీన హైదరాబాద్ రైజింగ్ ఇనిషియేటివ్ ఆవిష్కరణ, జూ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం, నగరంలో రూ.150 కోట్ల విలువైన సుందరీకరణ ప్రాజెక్టులు, కెబిఆర్ పార్క్ సమీపంలోని ఆరు ఫ్లైఓవర్లు/జంక్షన్ల అభివృద్ధి పనులు ప్రారంభం ఉంటుందని తెలిపారు. డిసెంబరు 4వ తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ భవనానికి శంకుస్థాపన, వర్చువల్ సఫారీ మరియు ట్రీ ఇంట్రడక్షన్ సెంటర్ ప్రారంభం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. డిసెంబర్ 5వ ఇందిరా మహిళా శక్తి బజార్ ప్రారంభంబీ మహిళా స్వయంసహాయక సంఘాలతో చర్చలు, మేడ్చల్, మల్లేపల్లి, నల్గొండలో ప్రారంభించనున్నమూడు అధునాతన సాంకేతిక కేంద్రాలు (ఏటీసీ) ఘట్‌కేసర్‌లోని బాలికల ఐటీఐకళాశాల. డిసెంబర్ 6వ తేదీన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కార్యకలాపాలుప్రారంభంబీ 244 విద్యుత్ సబ్ స్టేషన్లకు శంకుస్థాపన ఉంటుందని, జిల్లాలోవిద్యుత్ సబ్ స్టేషన్ల శంకుస్థాపనకు ఏర్పాటు చేయాలని అన్నారు. డిసెంబర్7వ తేదీన స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ప్రారంభంబీ లొకేషన్‌లలోప్రదర్శించడానికి పోలీసు బ్యాండ్‌లుబీ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ట్‌ఎగ్జిబిషన్‌లు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. డిసెంబర్ 8వతేదీన 130 మీ సేవా కేంద్రాలతోపాటు ఏడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ %ప్రాజెక్ట్‌లు ప్రారంభించబడతాయి. సిటీకి శంకుస్థాపన కార్యక్రమం,స్పోర్ట్స్ యూనివర్సిటీకి శంకుస్థాపన. డిసెంబరు 9వ తేదీన లక్షలాది మందిమహిళా శక్తి సభ్యుల సమక్షంలో సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహా ఆవిష్కరణ. హుస్సేన్‌సాగర్‌లో ముగింపు వేడుకల్లో డ్రోన్ షో, బాణసంచా కాల్చడం, ఆర్ట్ గ్యాలరీ, తెలంగాణ సంస్కృతి, ప్రగతిని చాటిచెప్పే స్టాళ్లు ఉంటాయని అన్నారు.

పైన చేపట్టే కార్యక్రమాలలో జిల్లాకు సంబంధించిన కార్యక్రమాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండ, గ్రామస్థాయిలో, మండల స్థాయి పరిధిలో, మున్సిపాలిటీలపరిధిలో నిర్వహించే కార్యక్రమాలకు ఎంపీడీఓలు, కమిషనర్లు బాధ్యతగాపనిచేయాలన్నారు. సంబంధిత అధికారులు సమన్వయంతో సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సర్వే డాటా నమోదు కార్యక్రమం పలు మండాలలో విజయవంతంగా చేయడం జరుగుతుందని, వెనుకబడిన మండాలలో డాటా నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలన్నారు. డాటానమోదు కార్యక్రమం ఆదివారం వరకు వంద శాతం పూర్తి చేయాలని అన్నారు. క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత సర్వే డాటా నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డిఆర్ఓ సంగీత, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్స్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహగర్జన సభ ప్రచారం ప్రారంభం

బోథ్, ,నవంబర్29(వుదయం ప్రతినిధి): సికింద్రాబాద్ జింఖానా మైదానంలో డిసెంబర్ 1న జరగనున్న మాలల సింహగర్జన సభ విజయవంతం చేయడానికి శుక్రవారం మండల కేంద్రంలో ప్రచారం కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమాన్ని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ మండల అధ్యక్షుడు అంబదాస్ పవార్ మరియు తాలూకా కమిటీ సభ్యుడు భీమ్ పవార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జై భీమ్ బోలో హైద్రాబాద్ చలో కరపత్రాలను ఆవిష్కరించి, ఆటోలను ప్రచారం కోసం ప్రారంభించారు.

## పండుటాకుల పరిణయం

పిల్లల్ని ప్రయోజకుల్ని చేసి..
విదేశాల్లో జెండా పాతించి..
చేతి నిండా ఆస్తిపాస్తుల్ని పెట్టి..
జీవితాలను దారపోసిన పేరెంట్స్
తుది అంకంలో తోడును కోల్పోయి..
అన్నీ ఉండి అనాథలైన వృద్ధులు
ఎవరి పట్టింపులేని పండుటాకులు !

సంపద ఎంతున్నా ఏదో తెలియని..
ఒంటరితనపు నిరాశల భారాలు
ఆదరణ కరువైనా వయోధికులు
సాంత్వన లేని అలసిన బతుకులు
తోడు కోసమే ఒంటరి పెద్దల..
స్వయంవరాల సంతోష వేడుకలు !

అమ్మనాన్నలకే పెళ్లి చూపులు
ఒంటరి పండుటాకుల జంటలు
ఏకమవుతున్న నవ్య కాలాలు
మలి సంధ్య మనసు విప్పి మాట కలిపి..
పెనవేసుకునే మూడు ముళ్ల బంధాలు
మలి సంధ్యలో ఒక్కటవుతున్న..
ఆరు పదుల అపురూప జంటలు !

కన్న బిడ్డలు చేసే వివాహ వేడుకలు
ఆన్‌లైన్‌లో అమ్మకు అక్షింతలతో..
నాన్నను ఆశీర్వదిస్తున్న కన్న పేగులు
పండుటాకుల పెళ్లిళ్ల హడావుడులు
సంగీతంతో కలిపి వేసే ముసలి స్టెప్పులు
అనుభవజ్ఞుల రెండో పెళ్లి సంబరాలు
డిజిటల్ యుగపు వింత వేడుకలు !

మధుపాళీ

# 16 వ రోజు మహా అన్నప్రసాద వితరణ లో దాతలు.





నర్సంపేట ,నవంబర్29(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలో శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ఆలయ కమిటీ కార్యనిర్వహణలో మహా అన్న దానం దాతలుగా మల్యాల కిరణ్ మయి వినయ్ కుమార్, సనత్ కుమార్ మనిషా సన్విక సస్యరిత్ కుటుంబ సభ్యులు వినయ్ కుమార్ ఇరుముడి సందర్భంగా మరియు కదిరిపాక రమ్య శ్రావణ్ కుమార్, మండల మమత గౌరీ శంకర్ రెడ్డి, జిగు మానస రమాకాంత రెడ్డి, శింగిరికొండ భవాని నవీన్ కుమార్ దాతల తో అర్చకులు తివారి ప్రణీత్ ఫ్రాన్స్ ల పూజా విధానంలో అధ్యక్షుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోష తో పడిమెట్లపై జ్యోతులు వెలిగిస్తూ మాలదార స్వాములకు నైవేద్యం సమర్పించగా అన్నదాత సుఖీభవతో భక్తులు ఆలయంలో మహా అన్నప్రసాదం వితరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, తోట భాస్కర్ గుప్తా, భూపతి లక్ష్మీనారాయణ, పిన్నా రామనాథం, బీరం రవీందర్ రెడ్డి, పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీను, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు, మల్యాల రాజు, భరత్ స్వామి గిరగాని దుర్గేష్ గౌడ్, రావుల సతీష్ బండి చింటు కాట రఘు స్వామి ల తో పాటు ఆలయ గురుస్వాములు అర్చకులు, గందె సంజీవరావు, మర్రి యాదగిరి, దేశి రాము, పూల శ్రీధర్, మర్రి రాజు, మల్లెల వినయ్ కుమార్, కందుల శ్రీనివాస్ గౌడ్, రాజేంద్రప్రసాద్ రెడ్డి, బీరం నాగిరెడ్డి, దేశి సాయిపటేల్ దాతల కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పలు గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్స రాలు నిండిన వారికి ఈ పరీక్ష తప్పనిసరి డాక్టర్ దుర్గాభవాని

## సికిల్ సెల్ అనేది వంశపారంపర్యంగా వచ్చే వ్యాధి



పినపాక నియోజకవర్గ ,నవంబర్29(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో మానవ శరీరంలోని రక్తంలో ఏర్పడే అవనవ్యతగా సికిల్ సెల్ అంటారని ఇది వంశపారంపర్యంగా వచ్చేవ్యాధి అని పిరపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పాతిరెడ్డిపాలెం సబ్ సెంటర్ పరిధిలో జరుగుతున్న సికిల్ సెల్ పరీక్షలను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ వ్యాధికి గురైనవాళ్లలో ఎర్రరక్త కణాలు ప్రత్యేకమైన సికిల్ (కొడవలి) రూపాన్ని సంతరించుకుంటాయన్నారు . అవి సాధారణంగా 125 రోజులు బతకాల్సి ఉండగా 25 రోజుల్లోపే చనిపోతాయని దానివల్ల న్యుమోనియా, తీవ్రమైన కీళ్లనొప్పులు, అవయవాల వాపులు, స్ట్రోక్... వంటివి వ్యాధి లక్షణాలలు కనిపిస్తాయని తెలిపారు.సరైన చికిత్స చేయనట్లయితే శరీరంలోని పలు అవయవాలను ఇది దెబ్బతీస్తుందని గ్రామస్తులకు ఆమె వివరించారు . ఇటీవల జాతీయ ఆరోగ్య సర్వే ప్రకటించిన వివరాలను బట్టి చూస్తే రాష్ట్రంలోని చిన్నారులు పెద్ద సంఖ్యలో సికిల్ సెల్ ఎనీమియా బారిన పడుతున్నారన్నారు.

సరైన అవగాహనలేక, గుర్తించడంలో ఆలస్యం వల్ల అనేకమంది బాధితులుగా మారుతున్నారని సికిల్ సెల్ పరీక్షలకు ప్రజలు సహకరించాలని కోరారు. 2047 సంవత్సరానికల్లా సికిల్ సెల్ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు.సికిల్ సెల్ వ్యాధి అనేది ఒక జన్యు రక్త వ్యాధి అని ఇది బాధిత రోగి యొక్క మొత్తం జీవితాన్ని ప్రభావితం చేస్తుందన్నారు . ఇది భారతదేశంలోని గిరిజన జనాభాలో సర్వసాధారణం కానీ కానీ గిరిజనేతరులలో కూడా సంభవిస్తుందన్నారు. ఈ కార్యక్రమం సున్నా నుండి 18 సంవత్సరాల వయస్సు వరకు మొత్తం జనాభాను కవర్ చేసే మిషన్ మోడ్‌లో నిర్వహించబడుతుందన్నారు. అనంతరం పినపాక మండల పరిధిలోగల ఎల్లిరెడ్డిపల్లి, మినీ గురుకులం పాఠశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. విద్యార్థులందరూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు చలికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. అనారోగ్య సమస్యలు ఉంటే వార్డెన్ సహాయంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని సూచించారు. ఫుడ్ పాయిజన్ కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశాలు, పాల్గొన్నారు.

# నిర్మాణాత్మక ప్రజా పోరాటాలు చేపట్టాలి.

**ఎన్నికల హామీల అమలుకై ఉద్యమాలే శరణ్యం.**

**ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ.**




నర్సాపేట వుదయం ప్రతినిధి నవంబర్ 29. ప్రజలు తమ దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పార్టీ కార్యకర్తలు అండగా నిలిచి నిర్మాణాత్మక ప్రజా ఉద్యమాలను చేపట్టాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ పిలుపునిచ్చారు.

ఈరోజు ఎంసిపిఐ(యు) పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ కుక్కల యాకన్న అధ్యక్షతన నర్సంపేట లోని ఓంకార్ భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వంగల రాగసుధ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ఓట్లు సీట్లు అధికారమే లక్ష్యం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనునిత్యం శ్రమజీవులకు అండగా ఉండి ఎక్కడికక్కడ ప్రజా పోరాటాలను చేపట్టాలని అందుకోసం పార్టీ సభ్యులను శాఖలను స్థానిక కమిటీలను కదలికలు పెంచాలని కోరారు. ఏనాటికైనా ప్రజల సమస్యల శాశ్వత పరిష్కారం కేవలం మార్క్సిజం తోనే సాధ్యమని ఇది చరిత్ర చెప్పిన సత్యమని ఆ దిశలో కార్మిక కర్షక ఐక్యత నెలకొల్పుతూ బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ పాలకుల నిజస్వరూపాలను బట్టబయలు చేస్తూ ప్రజల్ని చైతన్యవంతం చేయాల్సిన గురుతరమైన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. రోజురోజుకి పెరిగిపోతున్న కుల మత ఆర్థిక సాంస్కృతిక అంతరాలను వాటిని పెంచి పోషిస్తున్న మతోన్మాద పెట్టుబడిదారీ పాలకులను ఎండగడుతూ పార్టీ సభ్యులు శాఖల్లో కమిటీల్లో మరింత చైతన్యాన్ని పెంపొందించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు అయ్యేంతవరకు నిరంతరం ప్రజా ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బెజ్జంకి రాజేష్, పు ట్టపాక సునీత, బండారి లావణ్య, ఈర్ల అనుష, ప్రమీల, దేవమ్మ, సతీష్,జ్యోతి, పుష్ప, రజిత తదితరులు పాల్గొన్నారు.

# బావి శాస్త్రవేత్తలుగా విద్యార్థులు ఎదగాలి.!

**– జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**




హనుమకొండ నవంబర్ 29(వుదయం జిల్లా ప్రతినిధి) : నోబెల్ పురస్కార గ్రహీత, ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త సర్ సివి రామన్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున పాఠశాల విద్యాశాఖ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో హనుమకొండ ప్రశాంత్ నగర్ లోని తేజస్వి పాఠశాలలో జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండలోని సైన్స్ సెంటర్ ను ఆధునికరించడానికి 10 కోట్ల రూపాయలు వ్యయంతో ప్రణాళికలు రూపొందించామని పేర్కొన్నారు. త్వరలోనే వాటి పనులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతులమీదుగా ప్రారంభిస్తామన్నారు.

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయ ఆలోచనలతో విద్యార్థులు ముందుకు వెళ్లాలని సూచించారు.సైన్స్ లేకుండా జీవితం లేదన్నారు. సైన్స్ ఫెయిర్ లలో పాల్గొన్న ప్రదర్శనలన్నింటిని టీచర్లు రాసుకొని తమ తమ పాఠశాలలో విద్యార్థులకు వివరించాలన్నారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మక శక్తిని పెంపొందించడానికి సైన్స్ ఫెయిర్ దోహదపడుతుందన్నారు. ప్రపంచ స్థాయిలో దేశాల మధ్య ఆర్థిక పరమైన పోటీలకన్నా శాస్త్ర, సాంకేతిక రంగాలలోనే అతి పెద్ద పోటీ నెలకొని ఉందన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త అయిన ఏపీజే అబ్దుల్ కలాం ఆశించిన విధంగా విద్యార్థులు కలలు కనాలని, ఆ కలలను సాకారం చేసుకోవడానికి కృషి చేయాలన్నారు. నిత్య జీవితంలో సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇన్స్పైర్ కు గాను కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం అభినందనీయం అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ తమలోని సృజనాత్మక ఆలోచనలు, శాస్త్ర సాంకేతిక అంశాలను ప్రదర్శించేందుకు విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ అనేది గొప్ప అవకాశం అన్నారు. ప్రతి పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ప్రాక్టికల్స్ ఎక్కువగా చేస్తే విద్యార్థులకు ఆ సబ్జెక్టు అంతగా అర్థమవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పీఎం శ్రీ పథకం కింద ల్యాబ్ లను అభివృద్ధి చేశామన్నారు. అంతేగాక స్మార్ట్ టీవీలను కూడా ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు ఎక్కువగా ఎక్స్పరిమెంట్ వీడియోలను చూపించాలని ఉపాధ్యాయులకు సూచించామని కలెక్టర్ తెలిపారు. హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి మాట్లాడుతూ జిల్లాలో ఒక లక్ష 20 వేల మందికిపైగా విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారని, వీరందరికీ పాఠశాల దశ నుంచి సైన్స్ పట్ల అభిరుచి కలిగేలా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సైన్స్ ఫెయిర్ లో నాణ్యమైన ప్రదర్శనలు రావడానికి గాను సైన్స్ టీచర్లకు ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనల ప్రదర్శనతో పాటు పేపర్ ప్రజెంటేషన్లు, సెమినార్లు, డిస్కషన్స్ లాంటివి కూడా నిర్వహిస్తున్నామన్నారు. గతంలో జాతీయ స్థాయి పోటీకి హనుమకొండ విద్యార్థులు ప్రదర్శనలు వెళ్లారని తెలిపారు. ఈ ప్రదర్శనలో 120 ఇన్స్పైర్ ఎగ్జిబిట్లు, 106 జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రదర్శించబడ్డాయి. ఈ కార్యక్రమంలో హనుమకొండ మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్, తేజస్వి పాఠశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్లో ప్రవేట్ భూములపై వక్ఫ్ బోర్డ్ పెత్తనం ఏంటి...?

**: ఆకుల సతీష్**



కుత్బుల్లాపూర్, నవంబర్ 29,(వుదయం ప్రతినిధి ),దాదాపూ 2116 ఎకరాల ప్రవేట్ భూములను చట్టం విరుద్ధంగా నిషేధిత జాబితాలో పెట్టడం తక్షణమే తొలగించి రిజిస్ట్రేషన్లు చేయాలని ఆకుల సతీష్

కుత్బుల్లాపూర్ ఎస్ అర్ ఓ, దుండిగల్ ఎమ్మార్వో కు పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ దుండిగల్ మండల్ పరిధిలో వక్ఫ్ బోర్డు సంబంధించిన ఆస్తులు రెవెన్యూ రికార్డు ప్రకారం 244.15 ఎకరాలు మాత్రమే, అంతేకాకుండా వక్ఫ్ బోర్డు గెజిట్ 7-ఏ, 16-2-1989 ప్రకారం దాదాపుగా 220 ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో ఉన్నట్లుగా చూపిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసిన దానిపై పూర్తిస్థాయిలో ఫిర్యాదులు కానీ, ప్రజల దృష్టికి తీసుకురావడం కానీ జరగలేదని 2017 సంవత్సరంలో టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రెవెన్యూ, కలెక్టర్, ప్రభుత్వ నిర్లక్ష్యము లేక కావాలనే చేయకపోవడం వల్ల మళ్లీ వక్ఫ్ బోర్డు అధికారులు వారికి సంబంధించిన దాదాపు (100 సర్వే నెంబర్లలో) విస్తరించి ఉన్న 244 ఎకరాల భూమికి బదులుగా అన్ని సర్వే నెంబర్లలో అదే మొత్తంలో భూమిని ఎంటర్ చేయడం వల్ల దుండిగల్ లో వక్ఫ్ బోర్డు భూమి అంటూ ఏ విధంగా ప్రైవేటు భూములను నిషేధిత జాబితాలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్, ఐజి జ్యోతి బుద్ధ ప్రసాద్ ఇష్టారాజ్యంగా నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను ఇబ్బందులు పెట్టడం ఏ విధంగా చట్టబద్ధం అవుతుందని, అదేవిధంగా కొంపల్లి, నాగలూరు గ్రామంలో ప్రవేటు భూములను వక్ఫ్ బోర్డ్ భూములుగా నిషేధిత జాబితాలో పెట్టడం జరిగిందని, మూడు గ్రామాలకు ప్రైవేట్ సర్వే నెంబర్లలో ప్రైవేటు భూములు దాదాపు 2100 ఎకరాలువక్ఫ్ బోర్డు ఆస్తులంటూ ఎలా నిషిద్ధ జాబితాలో పెడతారు అని ప్రశ్నించారు. దుండిగల్ మండల్ పరిధిలో రెవెన్యూ అధికారుల రికార్డు ప్రకారం వాకఫ్ బోర్డు సీఈఓ ఉత్తర్వుల ప్రకారం కూడా 244 ఎకరాలు మాత్రమే కానీ సరైన విధంగా సర్వే నెంబర్ వారిగా ఎంత భూమి ఉందో పేర్కనపోవడం వల్ల 2111 ఎకరాల ప్రవేట్ భూములను నిషేధిత జాబితాలో పెట్టడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే వక్ఫ్ బోర్డు సంబంధించిన 244 ఎకరాల భూమిని సర్వే నెంబర్ వారిగా రెవెన్యూ అధికారుల నుంచి పూర్తిస్థాయిలో స్కెచ్ ప్లాన్ రిపోర్టులు తెప్పించిన తరువాత నిషేధిత జాబితాలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారుల వద్ద నమోదు చేయాలని తక్షణమే దాదాపు 2000 ఎకరాల ప్రైవేటు భూములను,

భవనాల వక్ఫ్ బోర్డు ఆస్తులంటూ నిషేధిత జాబితాలో రిజిస్ట్రేషన్ కాకుండా రిజిస్ట్రేషన్ శాఖ వద్ద నమోదు చేయడం తక్షణమే తొలగించి, బోర్డ్ ఆస్తులు తప్ప మిగతా ప్రైవేట్ ఆస్తులు రిజిస్ట్రేషన్లు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చందు, అరుణ్ రావు, శ్యాం కుమార్ రెడ్డి, మహేందర్, ఈశ్వర్ రెడ్డి, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర స్వప్నం కోసమే దీక్ష దివాస్

**కొత్తగూడ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు యాదవ్**



కొత్తగూడ నవంబర్ 29(వుదయం ప్రతినిధి ): తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నం కోసమే దీక్ష దివాస్ అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లో దీక్ష దివాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాలను తెగించి కెసిఆర్ గారు తెలంగాణ స్వరాష్ట్రము సిద్దించాలని దీక్ష చేపట్టారని అన్నారు. కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదం తో తెలంగాణ ప్రజలకు, విద్యార్థులకు, మేధావులకు స్వరాష్ట్రము కోసం ఉద్యమం లో ఆదర్శం అయ్యాడని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఢిల్లీ లో మహా యుద్ధమే చేసాడని గుర్తు చేశారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా తెలంగాణ ను సాధించిన ఘనత కెసిఆర్ గారిది అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్,గంగారం మండల అధ్యక్షులు ఈర్ప సూరయ్య. మాజీ ఎంపీటీసీ నానుబోతుల స్వప్న లింగన్న. వొూకాళ్ళ సంతోషరాణి వెంకటేష్. మాజీ సర్పంచ్ బానోత్ కిషన్. బానోత్ వీరన్న.గోగ్గల లక్ష్మయ్య.పార్టీ సినియర్ నాయకులు బొల్లు రవి. చెన్నూరి వెంకన్న.

బాలకొమురయ్య. వెంకటనారాయణ చారీ. కోమనబోయిన మలయ్య. ఆవుల రమేష్. పడాల నాగేశ్వరావు. ఈర్ప సాంబయ్య. చెన్నూరు దేవేందర్. తాళ్ల రవి. జనగం రవి.రెడ్యానాయక్. తదితరులు పాలుగోన్నారు

# రైతు పండుగ లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




కల్వకుర్తి నవంబర్ 29 (వుద యం ప్రతినిధి ) మహబూబ్నగర్ జిల్లా అమిస్తాపూర్ లో నిర్వహిస్తున్న రైతు పండుగ ఉత్సవాలలో రెండో రోజు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,, సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఆయన ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు రాజు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని ఉమ్మడి జిల్లాలో ఇలాంటి రైతు పండుగ ఏర్పాటు చేసుకోవడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని ప్రతి ఒక్క రైతు రైతు పండుగలో పాల్గొని స్టాల్స్ ను సందర్శించాలని దీంతో రైతులకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు నేడు రైతు పండుగలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటున్న సందర్భంగా ఉమ్మడి జిల్లా నుండి అన్ని మండల గ్రామాల నుండి పెద్ద ఎత్తున రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# రైతు పండుగ కార్యక్రమంలో రైతుల సందేశాలను ప్రభుత్వానికి తెలియపరచవచ్చు.

**- నేడు సాయంత్రం నాలుగు గంటలకు రైతు వేదిక కార్యంలో ప్రత్యక్ష వీడియో కాన్ఫరెన్స్.**
**-మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్.**



ఖానాపురం నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, నేడు శనివారం సాయంత్రం నాలుగు గంటలకు అమిస్తాపూర్, మహబూబ్నగర్ జిల్లాలో నిర్వహించే రైతు పండుగ ఉత్సవాలలో భాగంగా నిర్వహించే కార్యక్రమలను మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ప్రత్యక్ష వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల రైతులు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి నిర్వహించే రైతు పండుగ కార్యక్రమాలను ప్రత్యక్షంగా తిలకించే విధంగా ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్ మండల రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ నేడు సాయంత్రం నాలుగు గంటలకు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించే రైతు పండుగ ఉత్సవాలను మండల రైతులు తిలకిస్తూ రైతుల సందేశాలు నేరుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రిని, వ్యవసాయ శాఖ మంత్రిని అడిగి తెలుసుకోవచ్చని మండల రైతులకు తెలుపుతూ ఇట్టి కార్యక్రమానికి మండల రైతులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల రైతులను ఏవో కోరారు.

# జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించిన సైనిక్ స్కూల్ కవల విద్యార్థులు.

**- గోల్డ్ మెడల్ సాధించిన అన్నదమ్ములకు అభినందనలు.**
**- సైనిక్ కళాశాల ప్రిన్సిపల్ గట్ల సురేందర్.**




ఖానాపురం నవంబర్ 29 (వుదయం ప్రతినిది): మండలంలోని అశోక్ నగర్ శివారు తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సైనిక్ స్కూల్ విద్యార్థులు (కావల అన్నదమ్ములు) ఈనెల 24న హన్మకొండలో న్యూ పారడైస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన తొమ్మిదవ జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీలో రెండు బంగారు పథకాలు సాధించినట్లు సైనిక్ స్కూల్ కళాశాల ప్రిన్సిపల్ గట్ల సురేందర్ తెలిపారు. ఈ సందర్భంగా సైనిక్ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈనెల 24న జరిగిన తొమ్మిదవ జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీలో సైనిక్ స్కూలుకు సంబంధించిన విద్యార్థులు (కవల అన్నదమ్ములు) షేక్ అయాన్ 9వ తరగతి, 35 కేజీ కటాస్ విభాగంలో బంగారు పతకం సాధించారని అలాగే షేక్ రియాన్ 9వ తరగతి 41 కేజీ కటాస్ విభాగంలో బంగారు పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలుపుతూ ఇరువురి కావల అన్నదమ్ములను సైనిక్ స్కూల్ కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు డైరెక్టర్ శ్రీనివాస్ స్వామి, స్కూల్ ప్రిన్సిపల్ ఉప్పలయ్య, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు సిబ్బంది గోల్డ్ మెడల్ సాధించిన కవల అన్నదమ్ము అభినందించారు.

# గద్వాలలో బారాస దీక్ష దివాస్



గద్వాల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): బారాస రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బారాస పార్టీ కార్యాలయంలో దీక్ష దివస్ దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బారాస రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, మాజీ స్పోర్ట్స్ చైర్మన్ ఆంజనేయులు గౌడ్, బారసా పార్టీ ఇంచార్జి హనుమంతు నాయుడు, బిఆర్ఎస్వి నాయకుడు కురువ పల్లయ్య, కురువ విజయ్ హాజరయ్యారు. వారి చేతుల మీదగా తెలంగాణ జెండా ఆవిష్కరణ, అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమం లో అనేక మంది ఉద్యమకారులు మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో బారాస నాయకులు, కార్యకర్తలు హజరయ్యారు. కెసిఆర్ త్యాగంతోనే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని, తొలి ముఖ్యమంత్రిగా 10 ఏళ్ల పాటు ఆయన పని చేసి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దారని పలువురు నాయకులు కొనియాడారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే కాంగ్రెస్ నాయకులు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడక ముందు తెలంగాణ – ఆంధ్ర కలిసి ఉన్నపుడు నిధులు – నియామకాలు విషయంలో తెలంగాణ ప్రజలకు ఆంధ్ర పాలకులు అన్యాయం చేసారని, తెలంగాణ ప్రజలు నిరంతరం వలస బాట పట్టారని అందుకే మన తెలంగాణ ముద్దు బిడ్డ కెసిఆర్ అనేక దీక్షలు– నిరాహార దీక్షలు నిర్వహిస్తూ ఆంధ్ర పాలకులతో పోరాటం చేశారు. అలాగే అనేకమంది విద్యార్థుల బలిదానంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రము తెచ్చుకున్నామని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంకు– తెలంగాణ ప్రజలకు అన్యాయం చేస్తే ఊరుకోమని తెలంగాణ ప్రజల కోసం ప్రజా శ్రేయస్సు కోసం పోరాటాలు తప్పవని కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 29(వుదయం ప్రతినిధి): పట్టణ ఐ ఐ ఎం ఎ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిబిరం కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు, మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ గారు. అనంతరం రక్త దాతలకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐ ఎం ఎ నూతన కార్యవర్గం ఉత్సాహం గా సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయం అని అన్నారు. ఐ ఎం ఎ ఆధ్వర్యం లో సేవా కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా ఉండాలి. దూర ప్రాంతాల వారికి, పెద ప్రజలకు ఉచిత వైద్య సేవా కార్యక్రమాలతో అండగా నిలవాలి అని అన్నారు. ఈ సందర్భంగా రక్త దాతలకు,నిర్వాహకులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, ఐ ఎం ఎ అధ్యక్షులు డా. హేమంత్,కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, డా. సుధీర్,డా. నాగరాజు,వైద్యులు,రక్త దాతలు, తదితరులు,పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి నాయకుల బైక్ ర్యాలీ

గద్వాల, ,నవంబర్29(వుదయం ప్రతినిధి): శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగే దీక్షా దివాస్ కార్యక్రమానికి గద్వాల్ నియోజకవర్గ బిఆర్ఎస్వి నాయకుల బైక్ ర్యాలీని బాసు హనుమంతు నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం భారీ ర్యాలీతో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి చేరుకున్నార

# ముందస్తు అరెస్టులు

దేవరకొండ, ,నవంబర్29(వుదయం ప్రతినిధి): రాష్ట్రంలోని గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలకు నిరసనగా బీజేపీ నేతలు ఛలో హైదరాబాద్ పిలుపు మేరకు శుక్రవారం దేవరకొండ నియోజకవర్గం నుండి హైదరాబాద్ వెళుతున్న వారిని పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. రాష్ట్రంలోని గురుకులాల పరిస్థితి అధ్వాన్నంగా తయారైన రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని బీజేపీ నేతలు విమర్శించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి



రాయపర్తి నవంబర్ 29 ( వుదయం ప్రతినిధి ):మండల కేంద్రంలోనీ దూరిశెట్టి కుమారస్వామి– వరమ్మ దంపతుల ద్వితీయ కుమార్తె వివాహ మహొత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి హనుమా%శీ%డ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి ఆశీర్వదించారు.ఎమ్మెల్యే గారి వెంట ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్, మండల నాయకులు ఎండి మహమ్మద్, మల్యాల నరసింహమూర్తి , గారే బిక్షపతి, మచ్చ నిల్లయ్య , గూగుల్ యాకుబ్ నాయక్, కంతం వీరస్వామి , పిరాని ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగ శ్యాంసుందర్

**- మంచిర్యాల జిల్లా పబ్లిసిటీ ఇంచార్జి గా ఖాజా ఖంరోద్దీన్**



చెన్నూరు నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): మంచిర్యాల జిల్లా ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షుడిగా అబ్దుల్ అజీజ్ కాగా చెన్నూర్ వాసులకు జిల్లాలో స్థానం కల్పించారు జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణానికి చెందిన శ్యామ్ సుందర్ రెడ్డిని, జిల్లా పబ్లిసిటీ ఇంచార్జి గా ఖాజా ఖంరోద్దీన్ ని జాయింట్ సెక్రటరీ గా మణికంఠ ను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై ఎంత నమ్మకంతో పదవిని కట్టబెట్టినందుకు ఆయన జిల్లా కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రారంభోత్సవ ఏర్పాట్లును పరిశీలించిన మేయర్...



కుత్బుల్లాపూర్, నవంబర్ 29,(వుదయం ప్రతినిధి ),డిసెంబర్ 2న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం బాచుపల్లి ప్రాంగణం భవన సముదాయం ప్రారంభోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న నేపథ్యంలో ఎన్ఎంసి మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, పోలీస్ ఉన్నత అధికారులతో కలిసి బాచుపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్, తెలుగు విశ్వవిద్యాలయం సిబ్బంది, పోలీస్ అధికారులతో ఏర్పాట్ల గురించి చర్చించి, అనంతరం సభ స్థలం, పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఎన్ఎంసి, పోలీస్ అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎసిపి శ్రీనివాసరావు, సీఐ ఉపేందర్, విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు వెలుదండ నిత్యానందరావు, రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు, అధికారులు, ఎన్ఎంసి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

**- ఘనంగా రైతు పండుగ ఉత్సవాలు.**
**- మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు.**



ఖానాపురం నవంబర్ 29 (వుదయం ప్రతినిది): రైతులు పండించిన వరి సన్న ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర బోనస్ ఇచ్చుకుంటూ రైతులను ఆదుకోవడమే ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు తెలిపారు. మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు పండుగ ఉత్సవాల కార్యక్రమాలను మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్, బ్లాక్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, నాయకులతో రైతులతో కలిసి మార్కెట్ వైస్ చైర్మన్ మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాల వద్ద రైతు పండగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి హామీ మేరకు రైతులకు రెండు లక్షల రూపాయల లోపు వరకు రుణాలను మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదేనన్నారు. అలాగే ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన సన్న వరి ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర బోనస్తో కలిపి కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేస్తున్నట్లు మండల రైతులకు మార్కెట్ వైస్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రైతులు శాఖమూరి ముఖేష్ చౌదరి, వీరమనేని సాగర్ రావు, మండవ ప్రసాదరావు, కసుపాద సాంబయ్య, చిన్నబిక్షం, కర్నాటి యాదగిరి, మల్లం చంద్రు, మల్లం సాయిలు, బాబు, బ్రహ్మచారి, గంద్రాతి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



గద్వాల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల్ జిల్లా గద్వాల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నేడు దిక్షా దివస్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు చేతుల మీదగా తెలంగాణ జెండా ఆవిష్కరణ, అనంతరం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అలాగే అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పిస్తూ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనేక మంది ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ – ఆంధ్ర కలిసి ఉన్నపుడు నిధులు – నియామకాలు విషయంలో తెలంగాణ ప్రజలకు ఆంధ్ర పాలకులు అన్యాయం చేసారని, తెలంగాణ ప్రజలు నిరంతరం వలస బాట పట్టారని అందుకే మన తెలంగాణ ముద్దు బిడ్డ కెసిఆర్ అనేక దీక్షలు– నిరాహార దీక్షలు నిర్వహిస్తూ ఆంధ్ర పాలకులతో పోరాటం చేశారు. అలాగే అనేకమంది విద్యార్థుల బలిదానంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రము తెచ్చుకున్నామని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంకు– తెలంగాణ ప్రజలకు అన్యాయం చేస్తే ఊరుకోమని తెలంగాణ ప్రజల కోసం ప్రజా శ్రేయస్సు కోసం పోరాటాలు తప్పవని కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.


# గద్వాల జిల్లా నుండి వచ్చే వాహనాలకు అమిస్తాపూర్ గ్రామంలోని సభా ప్రాంగణంలో పార్కింగ్

**- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు**



గద్వాల నవంబర్ 29(వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రేపు 30న శనివారం రైతు దినోత్సవం సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లాకు విచ్చేయుచున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకొని, జోగుళాంబ గద్వాల జిల్లా నుండి వచ్చే వాహనాలకు అమిస్తాపూర్ గ్రామం లోని సభ ప్రాంగణంలో పార్కింగ్ స్థలాల ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు ఈ విధంగా వున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లా నుండి సభకు వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగిన పార్కింగ్ ప్రాంతాలను గుర్తించడం, ట్రాఫిక్ మళ్లింపులు సజావుగా కొనసాగేందుకు ప్రత్యేక చర్యలను తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు తెలిపారు. ముఖ్యంగా సభకు విచ్చేయు రైతులు, ప్రజలు, వీఐపీల కోసం ప్రత్యేక పార్కింగ్ జోన్‌లను ఏర్పాటు చెయ్యడం జరిగిందనీ, జోగుళాంబ గద్వాల జిల్లా నుండి వచ్చే వాహనాలు, జాతీయ రహదారి– 44 నందు భూత్పూర్ ఫ్లై ఓవర్ దిగగానే వెంటనే లెఫ్ట్ టర్న్ తీసుకుని బూత్పూరు పార్కింగ్–2 పార్కింగ్ స్థలం లో తమ వాహనాలు నిలుపుకోవాలని తెలిపారు. ఈ విషయాన్నీ జిల్లా నుండి సభకు వచ్చే వాహన దారులు, ప్రజలు గుర్తుంచుకోవాలని ఎస్పి కోరారు. ముఖ్య మంత్రి పర్యటన సందర్భంగా జిల్లా నుండి సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని, భద్రతపరమైన, ట్రాఫిక్ పర్యవేక్షణ చర్యలు అత్యంత సమర్థవంతంగా నిర్వహించబడతాయని ఎస్పి తెలిపారు.

# శ్రీ స్వయంభూలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల బ్రోచర్ విడుదల



గద్వాల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): ఆది శిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు డిసెంబర్ 5 నుండి 17 వరకు జరుగుచున్నందున ఆట్టి బ్రహ్మోత్సవాల బ్రోచర్ గోడపత్రికను శుక్రవారం దేవాలయ ఆవరణలో విడుదల చేశారు. అంతకు ముందు దేవాలయంలో పూజలు నిర్వహించి బ్రహ్మోత్సవాల వీడియోను విడుదల చేశారు. దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఎస్ తిమ్మారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, సీతారాం రెడ్డి, మధుసూదన్ రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, మాజీ సర్పంచ్ యాకోబు, నరేందర్, పట్వారి అరవింద రావు, చంద్రశేఖర రావు, చంద్రశేఖర్ రెడ్డి, బాబురావు, నారాయణ, వెంకటన్న, నాయకి మదు, పరశు రాముడు, ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రీనివాసులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక.

**- మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దళిత రత్న కళ్ళేపెల్లి ప్రణయ్ దీప్.**




ఖానాపురం నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): మండల ఎంఆర్పిఎస్ నూతన అధ్యక్షుడిగా గార్ల సందీప్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దళిత రత్న కళ్ళేపెల్లి ప్రణయ్ దీప్ తెలిపారు. అనంతరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గార్ల సందీప్, ఉపాధ్యక్షుడు చిన్న పెల్లి సుధాకర్, ప్రధాన కార్యదర్శి గోవిందు రవి, కార్యదర్శులు కొండూరి సాంబరాజు, జేరిపోతుల అజయ్, ప్రచార కార్యదర్శి గద్ద సునీల్, గౌరవ అధ్యక్షులు బాల్నీ యాకయ్య,వేల్పుల కృష్ణ,జేరిపోతుల వెంకటేశ్వర్లు లను ఏకగ్రీవ ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్, రాజశేఖర్, నాగరాజు, నరేష్, సమ్మయ్య, అనీల్,సామెల్,రాంబాబు, నవీన్, రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ అభ్యర్థులదే విజయం : మండల నాయకులు మేడిశెట్టి సురేష్.

యాదాద్రి భువనగిరి/రాజపేట, నవంబర్ 24 (వుదయం ప్రతినిది): స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాజపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఘన విజయం సాధిస్తారని మండల నాయకులు మేడిశెట్టి సురేష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న పథకాలు, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వల్ల ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. ప్రజల సంక్షేమం ప్రాంత అభివృద్ధి కోసం ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కడతారని ఆయన జోస్యం చెప్పారు.



# బిజినెస్



## కార్పొరేట్లకు రూ.3.14 లక్షల కోట్ల లబ్ధి



పేద ప్రజల సంక్షేమానికి పైసా వదల్చడానికి, మధ్య తరగతి ప్రజలపై పన్ను రేట్లను తగ్గించడానికి ఒక్కటికి నాలుగు సార్లు ఆలోచించే బిజెపి ప్రభుత్వం.. కార్పొరేట్లకు మాత్రం అడక్కుండానే లక్షల కోట్ల లబ్ధి చేకూర్చింది. తక్కువ పన్ను రేట్లను అమలు చేయడం ద్వారా గడిచిన ఐదేళ్లలో బడాబాబులకు రూ.3.14 లక్షల కోట్లు ఆదా అయ్యింది. మోడీ సర్కార్ రెండో దఫా అధికారంలోకే రాగానే 2019లో కార్పొరేట్లకు భారీగా పన్నులు తగ్గిస్తూ సంస్కరణాలు చేసింది. ది హిందూ కథనం ప్రకారం.. గడిచిన దశాబ్ద కాలంలో కంపెనీలకు మంజూరు చేయబడిన వివిధ ప్రోత్సాహకాలు, తగ్గింపుల ద్వారా వాటి రాబడి అదనంగా రూ.8 లక్షల కోట్లు పెరిగింది. దీంతో ఆ మొత్తం ప్రభుత్వ ఖజానకు గండి పడినట్లయ్యింది. ముఖ్యంగా దేశంలోని అత్యంత ఆదాయాలు కలిగిన టాప్ 10 శాతం కంపెనీలు భారీగా లాభపడ్డాయి. 2018-19తో ముగిసిన ఐదేళ్లలో కంపెనీల లాభాలు నెమ్మదిగా 10.4 శాతం మాత్రమే పెరిగాయి. పన్ను రేట్ల తగ్గింపు తర్వాత అదే ఐదేళ్లలో కంపెనీల లాభాలు 32.5 శాతం పెరగ్గా.. చెల్లించే పన్నుల్లో మాత్రం 18.6 శాతం పెరుగుదల ఉండటం గమనార్హం. పన్ను సంస్కరణలకు ముందు రూ.400 కోట్ల వరకు వార్షిక టర్నోవర్ కలిగిన దేశీయ కంపెనీలపై 25 శాతం పన్ను విధించారు. ఇతర కంపెనీలపై 30 శాతం రేటు అమల్లో ఉంది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2019లో కార్పొరేట్ పన్ను రేటును 22 శాతానికి తగ్గించింది. మరోవైపు కంపెనీలకు ఆదాయపు పన్ను చట్టం కింద కొన్ని మినహాయింపులను ఇచ్చింది. కొత్తగా స్థాపించబడిన తయారీ సంస్థలకు మరింత తక్కువ పన్నులను కల్పించింది. దీంతో ప్రభుత్వ ఆదాయాలు తగ్గాయి. కార్పొరేట్లపై పన్ను రేట్లను తగ్గించినప్పటికీ ప్రయివేటు రంగ పెట్టుబడులు మాత్రం మిశ్రమంగానే ఉన్నాయని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ అసోసియేట్ ప్రొఫెసర్ సురంజలి టాండన్ పేర్కొన్నారు. కరోనా కాలం నుంచి ఇప్పటికీ పన్ను ప్రోత్సాహకాలు సమానంగానే ఉన్నాయన్నారు. కార్పొరేట్‌లపై పన్ను తగ్గింపునతో ఆ వ్యాపార వర్గాలకు అసమాన ప్రయోజనం చేకూరుతుందని ఐఐటి బాంబే సీనియర్ ఫెలో ఆర్ నాగరాజ్ పేర్కొన్నారు. ఈ తరహా విధానం ప్రపంచంలో ఎక్కడా కూడా మెరుగ్గా పని చేస్తుందనడానికి తమ వద్ద ఆధారాలు లేవన్నారు. ముఖ్యంగా భారత్‌లో ఎలాంటి ప్రయోజనం లేదన్నారు.

## కేంద్రం సంచలన నిర్ణయం..

### ఏకంగా 17 వేలకుపైగా వాట్సాప్ అకౌంట్లు బ్లాక్..




నివేదికల ప్రకారం సైబర్‌డోస్ట్ I4C, టెలికమ్యూనికేషన్స్ విభాగం సహకారంతో ఆగ్నేయాసియాలో సైబర్ నేరాలకు పాల్పడే వ్యక్తుల జాబితాను రూపొందించినట్లు తెలిపారు. కేంద్రం 17,000 కంటే ఎక్కువ వాట్సాప్ ఖాతాలను బ్లాక్ చేసింది. ఈ ఖాతాలన్ని ఇక్కడివి కావు. ఆగ్నేయాసియాకు చెందిన హ్యాకర్లవిగా గుర్తించింది. పలువురు కేటుగాళ్లు ఇన్వెస్ట్‌మెంట్ ప్రాఫిట్ ఆఫర్‌లు, గేమ్‌లు, డేటింగ్ యాప్‌లు, ఫేక్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌ల పేరుతో ఖాతాలు తెరిచి ప్రజలను ఆకర్షిస్తూ మోసగిస్తున్నారని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇండియన్ సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ కలిసి అలాంటి వాట్సాప్ ఖాతాను బ్లాక్ చేయాలని నిర్ణయించుకున్నాయి. ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నివేదికల ప్రకారం సైబర్‌డోస్ట్ I4C, టెలికమ్యూనికేషన్స్ విభాగం సహకారంతో ఆగ్నేయాసియాలో సైబర్ నేరాలకు పాల్పడే వ్యక్తుల జాబితాను రూపొందించినట్లు తెలిపారు. ఆ తర్వాత వారి వాట్సాప్ ఖాతాలను బ్లాక్ చేశారు. సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌లకు అంతరాయం కలిగించిన వాటిని తొలగించి, భారతదేశ డిజిటల్ భద్రతను బలోపేతం చేయడమే ఈ నిర్ణయం లక్ష్యమని అధికారులు అన్నారు. మే 2024లో కంబోడియా, మయన్మార్, ఫిలిప్పీన్స్, లావోస్ వంటి సౌత్-ఈస్ట్ ఆసియా దేశాల నుంచి సైబర్ నేరాల ఘటనలు వెలుగులోకి వచ్చిన తర్వాత భారత హోం మంత్రిత్వ శాఖ ఓ దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ విచారణలో భారత్‌లో 45 శాతం సైబర్ నేరాలు ఆగ్నేయాసియా దేశాలకు చెందిన వ్యక్తులే చేస్తున్నారని తేలింది. దీంతో భారతీయులు భారీగా నష్టపోతున్నారు. ఈ క్రమంలోనే I4C హ్యాకర్లు పెట్టుబడి పెట్టడం ద్వారా భారీ లాభాలను సంపాదించవచ్చని ఆకర్షిస్తున్నట్లు గుర్తించారు. ఆన్‌లైన్ గేమ్‌లతో ప్రజలను ఆకర్షిస్తూ డబ్బును లాగేస్తూ మోసం చేస్తున్నారు. వ్యక్తులు తమ జీవిత భాగస్వామిని కలుసుకోవడానికి, వివాహం చేసుకోవడానికి వారిని ఆకర్షించడం ద్వారా డేటింగ్ యాప్‌లలో కూడా చీటింగ్ చేస్తారు.

అంతే కాకుండా నకిలీ వ్యాపార వేదికల ద్వారా ప్రజలను మోసం చేసేందుకు ప్లాన్ చేసినట్లు వెలుగులోకి వచ్చింది. తాజా ఉదంతంలో పని వెతుక్కుంటూ కంబోడియాకు పంపిస్తామంటూ భారతీయ యువకులను ప్రలోభపెట్టి డబ్బులు దండుకున్నారు. దురాశతో కంబోడియా చేరుకుని మోసపోయి నిరసన తెలిపిన భారతీయులను పోలీసులు అరెస్ట్ చేశారు. కంబోడియాలో నివసిస్తున్న ఆ పౌరులను రక్షించడానికి, వారిని స్వదేశానికి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ క్రమంలోనే అసలు ఏం జరిగిందని ఆరా తీయగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీంతోపాటు మరికొన్ని పాత కేసులు కూడా బయటపడటంతో అలాంటి వాట్సాప్ ఖాతాలను బ్లాక్ లిస్ట్ చేశారు. దీంతోపాటు ఈ సైబర్ దాడులు చేస్తున్న వారిని అరెస్ట్ చేసేందుకు అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు.

## రైల్వే నెట్‌వర్క్‌లో 136 వందే భారత్ రైలు సేవలు..



భారతీయ రైల్వేలు మునుపటి కంటే రైల్వేలను మరింత సౌకర్యవంతంగా చేయడానికి నిరంతర ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో నిర్ణీత సమయానికి రైళ్లను నడపడం, ప్రయాణ సమయంలో కోచ్‌లో పరిశుభ్రత, ఏదైనా అత్యవసర పరిస్థితిలో తక్షణ సహాయం. వందే భారత్ రైలు సర్వీసులు ప్రయాణికులకు మెరుగైన భద్రతా ఫీచర్లు, ఆధునిక సౌకర్యాలతో పనిచేస్తున్నాయని, అలాగే నవంబర్ 21వ తేదీ వరకు 136 వందే భారత్ రైలు సేవలు అందుతున్నాయని ప్రభుత్వం లోక్‌సభకు తెలియజేసింది.

రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం రాతపూర్వక సమాధానంలో పలు విషయాలను సభకు వెల్లడించారు. ఈ భద్రతా ఫీచర్లు, ఆధునిక ప్రయాణికుల సౌకర్యాలు ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ కవాచ్, వేగవంతమైన పనితీరు, పూర్తిగా సీల్డ్ గ్యాంగ్‌వే, ఆటోమేటిక్ ప్లగ్ డోర్లు, మెరుగైన రైడ్ సౌకర్యం,

హాట్ కేస్‌తో కూడిన మినీ ప్యాంట్రీ, బాటిల్ కూలర్, డీప్ ఫ్రీజర్, హాట్ వాటర్ బాయిలర్ వంటి సదుపాయాలతో వందేభారత్ రైళ్లు రన్ అవుతున్నాయని అన్నారు. మహారాష్ట్రతో పాటు న్యూఢిల్లీ-కత్‌గోడం మార్గంలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను నడుపుతున్నట్లు చెప్పారు. భారతీయ రైల్వేలు మునుపటి కంటే రైల్వేలను మరింత సౌకర్యవంతంగా చేయడానికి నిరంతర ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో నిర్ణీత సమయానికి రైళ్లను నడపడం, ప్రయాణ సమయంలో కోచ్‌లో పరిశుభ్రత, ఏదైనా అత్యవసర పరిస్థితిలో తక్షణ సహాయం అందించడం వంటి విషయాలపై పని నిరంతరంగా కొనసాగుతోందన్నారు. భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో తేజస్, వందే భారత్ వంటి రైళ్లను చేర్చడంతో ప్రయాణికుల ప్రయాణ అనుభవంలో చాలా మార్పు వచ్చిందన్నారు.



## ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల మొండి బాకీల రద్దు

భారత బ్యాంకింగ్ రంగంలో ప్రతీ ఏడాది సగటున రూ.2 లక్షల కోట్ల చొప్పున మొండి బాకీలు రద్దు అవుతున్నాయి. ఆర్థిక సంవత్సరం 2019-20 నుంచి 2023-24 మధ్య రూ.9.90 లక్షల కోట్ల పారు బకాయిలను బ్యాంకులు రద్దు చేశాయి. ''2019-20లో రూ.2.34 లక్షల కోట్లు, 2020-21లో 2.03 లక్షల కోట్లు, 2021-22లో 1.75 లక్షల కోట్లు, 2022-23లో రూ.2.08 లక్షల కోట్లు, 2023-24లో రూ.1.70 లక్షల కోట్ల చొప్పున ఎన్‌పిఎలను కొట్టిపారేశాయి.'' అని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ పార్లమెంట్‌లో ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అత్యధిక మొత్తంలో రుణాలు రద్దు చేయబడిన మొదటి పది బ్యాంకుల్లో పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్‌లు ఉన్నాయి. ఎన్‌పిఎలను రద్దు చేసినప్పటికీ.. రికవరీ చర్యలు కొనసాగుతాయని మంత్రి పంకజ్ చౌదరీ పేర్కొన్నారు 2024 మార్చి 31 నాటికి భారత్‌లోని మొత్తం బ్యాంక్‌ల స్థూల ఎన్‌పిఎలు రూ.4.81 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇందులో అత్యధికంగా ఎస్‌బిఐకి చెందిన రూ.84,276 కోట్ల ఎన్‌పిఎలు, తర్వాత స్థానంలో పిఎన్‌బి ఎన్‌పిఎలు రూ. 56,343 కోట్లుగా ఉన్నాయి.

## ఈ ఏడాది 2 మిలియన్ల ఫేస్‌బుక్ ఖాతాల మూసివేత..

మెటా కంపెనీ చాలా ఇంటిగ్రేటెడ్ ప్రాసెస్ ద్వారా ఇలాంటి మోసాలను అరికట్టడానికి ప్రయత్నిస్తోందని మెటా చెబుతోంది. నేర కార్యకలాపాలకు పాల్పడే నిర్దిష్ట ప్లాట్‌ఫారమ్‌లను గుర్తించే డేంజరస్ ఆర్గనైజేషన్స్ అండ్ ఇండివిడ్యువల్ పాలసీని మూసివేయడం. ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా ఈ ఏడాది ప్రారంభం నుండి 2 మిలియన్లకు పైగా ఖాతాలను సస్పెండ్ చేసింది. మెటా న్యూస్ ఆగ్నేయాసియా, మధ్యప్రాచ్యంలోని అనేక మోసాల కేంద్రాలకు చెందిన ఈ ఫేస్‌బుక్ ఖాతాలన్నింటినీ మూసివేసింది. అలాంటి ఖాతాలు నేర కార్యకలాపాలతో ముడిపడి ఉన్నాయి. పలు రకాల మోసాలకు పాల్పడుతుండటంతో ఈ ఖాతాలను మూసివేసింది. ఈ తరహా మోసాన్ని 'పిగ్ బచరింగ్ స్కామ్' అంటారు. దీని ద్వారా మోసగాళ్లు మెసేజింగ్ యాప్స్, డేటింగ్ యాప్స్, సోషల్ మీడియా, క్రిప్టో యాప్స్ ద్వారా ప్రజలను ఆర్థికంగా మోసం చేస్తున్నారు. అటువంటి మోసాన్ని నిరోధించడానికి ప్రపంచంలోని అన్ని చట్ట అమలు సంస్థల ద్వారా %వీమ్ఖ% దర్యాప్తు చేస్తోంది. మెటా కఠిన చర్యలు తీసుకుంది. లక్షలాది మంది ఫేస్‌బుక్‌తో కనెక్ట్ అయ్యారు. ఈ ఫేస్‌బుక్ ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్‌గా పనిచేస్తుంది. ఈ యాప్ ద్వారా వివిధ రకాల ఆర్థిక మోసాలు జరుగుతున్నాయి. ప్రధానంగా మెసేజింగ్ యాప్‌లు, డేటింగ్ యాప్‌లు, సోషల్ మీడియా ద్వారా ప్రజలను మోసగించి మోసపూరిత స్కీమ్‌లో పెట్టుబడి పెట్టి, దీని ద్వారా ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారు. చాలా సందర్భాలలో ఇటువంటి పెట్టుబడులు క్రిప్టోకరెన్సీలలో చేయబడతాయి. ఒక వ్యక్తి అటువంటి స్కీమ్‌లో పెట్టుబడి పెడితే ఆ డబ్బు అదృశ్యమవుతుంది. ఈ మోసగాళ్ళు మొదట ఆన్‌లైన్ ద్వారా మిమ్మల్ని నమ్మిస్తారు.ఆపై డబ్బును పెట్టుబడి పెట్టడానికి మిమ్మల్ని ఆకర్షిస్తారు. అలాగే మీరు అక్కడ పెట్టుబడి పెడితే, మీరు బాగానే ఉంటారు. కొన్ని సందర్భాల్లో కూడా ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వారిని ప్రలోభపెట్టి అనైతికంగా దోపిడీ చేస్తున్నారు. మెటా అటువంటి మోసపూరిత ఖాతాలను గుర్తించడం ప్రారంభించింది.




## వైద్య బీమాలోకి ఎల్ఐసి..!

దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా కంపెనీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఆరోగ్య బీమా రంగంలోకి ప్రవేశించడానికి కసరత్తు చేస్తోంది. ఇందుకోసం మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్‌లో 50 శాతం వాటా కొనుగోలుకు చర్చలు జరుపుతోంది. ప్రస్తుతం మణిపాల్ సిగ్నా హెల్త్ అనేది మణిపాల్ ఎడ్యుకేషన్, మెడికల్ గ్రూప్, అమెరికాకు చెందిన సిగ్నా కార్పొరేషన్ సంయుక్త భాగస్వామ్యంలో నడుస్తోంది. ఇందులో మణిపాల్ గ్రూపునకు 51 శాతం, సిగ్నాకు 49 శాతం చొప్పున వాటా ఉంది. ఎల్ఐసి వాటా కొనుగోలు చేయాల్సి వస్తే.. ఆ రెండు సంస్థలు సమానంగా తమ వాటాను తగ్గించుకోనున్నాయి. ఇందులో రూ.2,000 కోట్ల వరకు ఎల్ఐసి పెట్టుబడి పెట్టనుందని అంచనా. ప్రస్తుతం ఈ చర్చలు ప్రాథమిక దశలోనే ఉన్నాయని సమాచారం.

# జాతీయం – అంతర్జాతీయం



## ఢిల్లీలో 'మహా' పంచాయితీ.

న్యూఢిల్లీ: మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరనేదానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ పరిణామాల నడుమే రాష్ట్ర ఆపద్ధర్మ సీఎం ఏక్‌నాథ్ శిండే గురువారం రాత్రి కేంద్ర మంత్రి అమిత్ షా తో సమావేశమయ్యారు. సాయంత్రం ఢిల్లీకి చేరుకున్న ఆయన నేరుగా షా నివాసానికి చేరుకున్నారు. మరోవైపు బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, దేవేంద్ర ఫడ్నవీస్, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్‌లు కూడా రాత్రి పది గంటల సమయంలో హౌంమంత్రి ఇంటికి చేరుకున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ ఏర్పాటు విషయంలో మహాయుతి పక్షాల మధ్య భేటీ జరిగింది. రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు తాను అడ్డు కాబోనని.. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షాలు తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండఏ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో మహారాష్ట్ర సీఎం పగ్గాలు బీజేపీకే దక్కుతాయని, దేవేంద్ర ఫడ్నవీస్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. దీంతోపాటు డిప్యూటీ సీఎంలు, క్యాబినెట్ బెర్తులపై స్పష్టత రానుంది. అయితే ముఖ్యమంత్రిని ఓబీసీ చేస్తారా..లేక ట్రెండ్ మారుస్తారా..అన్నదే ఇపుడు హాట్ టాపిక్..

## పురోభివృద్ధిలో దేశ రక్షణ రంగం



కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'మేక్ ఇన్ ఇండియా' కార్యాక్రమం కారణంగా దేశం వేగంగా వృద్ధి చెందుతోందని, ప్రత్యేకించి రక్షణ సాంకేతికత విషయాల్లో పురోభివృద్ధి చెందుతోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం పేర్కొన్నారు. తమిళనాడులో నీలగిరి సమీపాన కూనూర్‌లోని వెల్లింగ్టన్‌లో డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజ్ (డిఎస్ఎస్సి) జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. డిఎస్ఎస్సిలో 28 దేశాలకు చెందిన 38 మంది అంతర్జాతీయ స్టూడెంట్ ఆఫీసర్లు కూడా వున్నారు. రక్షణ తయారీ కేందంగా భారత్ అభివృద్ధి చెందుతోందని, ఈ విషయాన్ని ప్రపంచ దేశాలు గుర్తించాయని ఆమె అన్నారు. రక్షణ ఎగుమతుల్లో అగ్రగామిగా వుంటూ విశ్వసనీయమైన రక్షణ భాగస్వామిగా మారుతోందన్నారు. హెచ్ఎఎల్, డిఆర్‌డిఓ వంటి స్థంలు కొత్త ప్రామాణికాలను రూపొందిస్తున్నాయన్నారు. ప్రస్తుతం వందకు పైగా దేశాలకు భారత్ రక్షణ పరికరాలను ఎగుమతి చేస్తోందన్నారు. త్రివిధ బలగాల్లో మరింత ఎక్కువ మంది మహిళా అధికారులు ప్రవేశించాలని ఆమె ఆకాంక్షించారు. అంతకుముందు వెల్లింగ్టన్‌లోని యుద్ధ స్మారకం వద్ద పుష్పగుచ్ఛాలుంచి ఆమె నివాళులు అర్పించారు. భారత నావికాదళంలోకి కొత్తగా తీసుకున్న అణ జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాత్ నుండి 3500 కిలోమీటర్ల దూరంలో లక్ష్యాన్ని ఛేదించగల కె-4 బాలిస్టిక్ క్షిపణిని గురువారం నేవీ ప్రయోగించింది. ఈ పరీక్షా ఫలితాలను విశ్లేషిస్తున్నట్లు రక్షణ వర్గాలు తెలిపాయి. ఆగస్టులో విశాఖపట్నంలోని షిప్ బిల్డింగ్ సెంటర్‌లో ఈ జలాంతర్గామిని నేవీలోకి తీసుకున్నారు. పూర్తి స్థాయిలో క్షిపణి ప్రయోగాన్ని చేపట్టడానికి ముందుగా నీటి అడుగున వేదికలపై నుండి క్షిపణిని ప్రయోగించే ట్రయల్స్‌ను కూడా డిఆర్‌డిఓ విస్తృతంగా చేపట్టింది.

## ఫడ్నవీస్‌కి సిఎం, షిండేకి హోమ్, అజిత్‌కి ఫైనాన్స్

ముంబై : ఈ నెల 23వ తేదీన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు విడుదలయ్యాయి. ఈ ఎన్నికల్లో మహాయతి కూటమి ఘన విజయం సాధించింది. అందులోనూ బిజెపి 100 మార్క్‌ను దాటి సీట్లను గెలుకుంది. ఈ నేపథ్యంలో బిజెపి నేత దేవేంద్ర ఫడ్నవీస్‌నే ముఖ్యమంత్రి అవుతారని అందరూ భావించారు. కానీ ఆ కూటమిలో నేతలే ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌లు సిఎం పదవికి పోటీ పడడంతో.. కొత్త సిఎం ఎవరనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఎన్నికల ఫలితాలనంతరం మహాయతి కూటమి నేతలు కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో పలుమార్లు చర్చలు జరిపారు. రోజులు గడుస్తున్నా.. సిఎం పదవిపై ఇంతవరకూ స్పష్టత రాలేదు. అయితే ఫడ్నవీస్‌కే బిజెపి అధిష్టానం ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టే యోచనల్లో ఉన్నట్లు సమాచారం. ఏక్‌నాథ్ షిండేకి హెూంశాఖ, అజిత్ పవార్‌కు ఫైనాన్స్ ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

## ఇప్పుడు అజ్మీర్ దర్గా వంతు

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా మసీదుల విషయంలో న్యాయస్థానాల్లో హిందూత్వ శక్తుల పిటిషన్ల పర్వం కొనసాగుతున్నది. రాజస్థాన్‌లోని అజ్మీర్ షరీఫ్ దర్గా పైనా ఒక పిటిషన్ దాఖలైంది. శివాలయం మీద నిర్మించారంటూ సదరు పిటిషన్‌ను పేర్కొన్నది. రాజస్థాన్‌లోని దిగువ కోర్టు ఈ పిటిష్‌ను విచారణకు స్వీకరించింది. అజ్మీర్ దర్గా కమిటీ, కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ)లకు నోటీసులు జారీ అయ్యాయని పిటిషనర్ తరపు న్యాయవాది యోగేశ్ సిరోజా తెలిపారు. హిందూ సేన జాతీయ అధ్యక్షుడు విష్ణు గుప్తా ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. అజ్మీర్ వెస్ట్ సివిల్ జడ్జి మన్మోహన్ చంధేల్.. తదుపరి విచారణను డిసెంబర్ 20కి వాయిదా వేశారు. సూఫీ సన్యాసి ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ సమాధి వాస్తవానికి శివుడి ఆలయమని విష్ణు గుప్తా తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అజ్మీర్ షరీఫ్ దర్గాలో కాశీ, మథుర వంటి హిందూ ఆలయం ఉన్నదని వివరించారు. దర్గా కిటికీలపై ఓం, స్వస్తిక్ చిహ్నాలు కనిపించాయని పేర్కొన్నది. దర్గా కమిటీని అక్కడి నుంచి తొలగించి, దర్గాను సర్వే చేయాలని కోరారు. అజ్మీర్ షరీఫ్ దర్గాను భగవాన్ శ్రీ సంకటమోచన మహాదేవ విరాజమాన్ ఆలయంగా ప్రకటించాలని వివరించారు. పిటిషన్‌ను స్వీకరించిన అజ్మీర్‌లోని స్థానిక కోర్టు అజ్మీర్ దర్గా కమిటీతో పాటు కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఏఎస్ఐలకు నోటీసులు జారీ చేసింది. మేము పిటిషన్ ఎందుకు దాఖలు చేస్తున్నామో చెప్పాలని కోర్టు ప్రశ్నించిందనీ, మా వాదనలను విన్న కోర్టు సంబంధిత పక్షాలకు నోటీసులు జారీ చేసిందని గుప్తా తెలిపారు.

## లెబనాన్‌పై ఇజ్రాయిల్ సైన్యం దాడి

బీరుట్: ఇజ్రాయిల్ – హిజ్బుల్లా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగి ఒకరోజు పూర్తి కాకుండానే దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయిల్ సైన్యం దాడి చేసింది. రాకెట్ నిల్వ కేంద్రంలో హిజ్బుల్లా కార్యకలాపాలను గుర్తించిన తరువాత లెబనాన్‌పై తమ యుద్ధ విమానాలు కాల్పులు జరిపాయని ఇజ్రాయిల్ పేర్కొంది. హిజ్బుల్లా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లగించడంతో దాడి చేశామని ఇజ్రాయిల్ పేర్కొంది. ఇజ్రాయిల్ – హిజ్బుల్లా మధ్య 14 నెలలుగా కొనసాగిన సంఘర్షణ కాల్పుల విరమణ ఒప్పందం ముగుస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే దక్షిణ లెబనాన్‌లోని కొన్ని ప్రాంతాలకు తిరిగి రావడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తులపై కాల్పులు జరిపినట్లు ఇజ్రాయిల్ మిలటరీ పేర్కొంది. వివరాలు ఇవ్వకుండానే కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్నారని ఇజ్రాయిల్ ఆరోపించింది.

ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని లెబనాన్ ప్రభుత్వ జాతీయ వార్తా సంస్థ తెలిపింది. ఇప్పటివరకు లెబనాన్‌పై ఇజ్రాయిల్ జరిపిన కాల్పుల్లో 3,760 మందికి పైగా లెబనాన్‌లు మరణించారని లెబనాన్ ఆరోగ్య అధికారులు తెలిపారు. వారిలో చాలా మంది పౌరులున్నారు. ఇజ్రాయిల్‌లో 70 మందికి పైగా మరణించారు. వారిలో సగం మంది పౌరులున్నారు.



## ఈ చట్టంతో చిన్నారులకు మేలు

సిడ్నీ : సోషల్ మీడియా నుండి 16 ఏళ్లలోపు వారిని నిషేధించే చారిత్రాత్మక చట్టం పిల్లలకు మేలు కలిగిస్తుందని ఆస్ట్రేలియా ప్రధాని పేర్కొన్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ వంటి సోషల్‌మీడియా ప్లాట్‌ఫారమ్‌లపై నిషేధంతో ఆస్ట్రేలియన్ యువకులకు మెరుగైన ఫలితాలు లభిస్తాయని, తక్కువ నష్టం ఉంటుందని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది సరైన చర్య అని, తమ ప్రభుత్వానికి తల్లిదండ్రుల మద్దతు ఉంటుందని భావిస్తున్నామని కాన్‌బెర్రాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన పేర్కొన్నారు. పిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంపై సోషల్‌మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఇప్పుడు సామాజిక బాధ్యతను కలిగి ఉంటాయని అన్నారు. అన్నారు. అయితే ఈ చట్టం పూర్తిగా అమలవుతుందని చెప్పలేమని, 18 ఏళ్లలోపు వారికి మద్యపాన నిషేధం చట్టంతో దీనిని పోల్చారు. 16 ఏళ్ల కంటే తక్కువ వయసున్న చిన్నారులకు సోషల్ మీడియా వినియోగంపై నిషేధం విధిస్తూ పార్లమెంటు దిగువ సభలో బిల్లు ఆమోదం పొందిన సంగతి తెలిసిందే.

## ట్రంప్ హెచ్చరికల వల్ల అమెరికాకూ నష్టమే !



మెక్సికో సిటీ : తాను అధికారంలోకి వచ్చిన వెంటనే టారిఫ్‌లను భారీగా పెంచుతామని ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో మెక్సికో కూడా దీటుగానే స్పందించింది. అమెరికా టారిఫ్‌లు పెరిగితే మెక్సికో కూడా టారిఫ్‌లను పెంచుతుందని మెక్సికో అధ్యక్షులు క్లాడియా షబ్నమ్ చెప్పారు. బుధవారం ఒక పత్రికా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలతో ప్రాంతీ వాణిజ్య యుద్ధం ఆరంభమైందని ఆర్థిక శాఖ మంత్రి మార్సెలో ఎబ్రార్డ్ హెచ్చరించారు. దీనివల్ల పెద్ద సంఖ్యలో అమెరికన్ కార్మికులు నష్టపోతారని, అమెరికాలో దాదాపు 4లక్షల ఉద్యోగాలను మూల్యంగా చెల్లించాల్సి వస్తుందని అన్నారు. మెక్సికోలో అమెరికా కార్ల తయారీ ప్లాంట్ల నుండి అందిన గణాంకాలపై చేసిన అధ్యయనం వివరాలను ఈ సందర్భంగా వివరించారు. కేవలం కార్మికులే కాదని, అమెరికా వినియోగదారులు కూడా దీనివల్ల ప్రభావితమవుతారని హెచ్చరించారు. అమెరికాలో బాగా ప్రజాదరణలో వుండే ట్రక్కులు మెక్సికోలో తయారవుతాయని చెప్పారు. ట్రంప్ టారిఫ్‌లను పెంచితే ఒక్కో కొత్త వాహనానికి 3వేల డాలర్లు అదనంగా ఖర్చవుతుందన్నారు. ఇటువంటి బెదిరింపులన్నీ ఆమోదయోగ్యం కానివని షబ్నమ్ వ్యాఖ్యానించారు. ట్రంప్‌తో తాను ఫోన్‌లో మాట్లాడానని ఆమె సోషల్‌మీడియాలో పోస్టు పెట్టారు. అమెరికా-మెక్సికో సరిహద్దు పొడవునా జరిగే వలసలపై చర్చించినట్లు చెప్పారు. ట్రంప్ భయాందోళనలను పోగొట్టేందుకు తాను ప్రయత్నించానని ఆమె తెలిపారు.

## ఆఫ్ఘన్‌లో జర్నలిస్టుల హక్కులపై దాడులు

కాబూల్ : 2021లో ఆఫ్ఘన్ను తాలిబన్ హస్తగతం చేసుకున్నప్పటి నుండి జర్నలిస్టుల హక్కులపై దాడి జరుగుతోందని యుఎన్ పేర్కొంది. 300కి పైగా జర్నలిస్టులు హక్కుల ఉల్లంఘనలకు గురయ్యారని తెలిపింది. వారిపై పలు కేసులు బనాయించడంతో పాటు అరెస్టులతో హింసిస్తోందని వెల్లడించింది. మీడియా రంగం తాలిబన్ ప్రభుత్వానికి దాసోహమైందని, దీంతో తాలిబన్ ప్రభుత్వ కఠిన నిబంధనలతో జర్నలిస్టుల హక్కులను అణిచివేస్తోందని అంతర్జాతీయ సంస్థలు మండిపడుతున్నాయి. యుఎన్ అసిస్టెన్స్ మిషన్ ఇన్ ఆఫ్ఘనిస్థాన్ (యుఎన్ఎఎంఎ), జెనీవాకు చెందిన మానవహక్కుల కార్యాలయం సంయుక్తంగా అధ్యయనం చేపట్టాయి. ప్రచురణపై నిషేధం, కఠిన ఆంక్షల వాతావరణంలో మీడియా సంస్థలు, జర్నలిస్టులు పనిచేస్తున్నాయని ఈ సర్వే తెలిపింది. 2021 ఆగస్టులో తాలిబన్‌లు ఆక్రమించుకున్నప్పటి నుండి ఈ సెప్టెంబర్ వరకు మానవ హక్కుల ఉల్లంఘన ఘటనలను యుఎన్ నివేదించింది. దీంతో 336 మంది జర్నలిస్టులు, మీడియా కార్యకర్తలు తీవ్రంగా ప్రభావితమయ్యారని పేర్కొంది. నిర్బంధం, అరెస్టు వంటి 256 ఘటనలు జరిగాయని, వేధింపులు, అగౌరవపరచడం వంటి 130 ఘటనలు జరిగాయని, 75 75 బెదిరింపు ఘటనలు జరిగాయని నివేదిక పేర్కొంది. తాలిబన్ ఆక్రమించుకునే సమయానికి ఆఫ్ఘన్‌లో 1700 మంది మహిళలతో పాటు 8,400 మంది జర్నలిస్టులు ఉన్నారు. ప్రస్తుతం 560 మంది మహిళలతో కలిపి కేవలం 5,100 మంది మాత్రమే జర్నలిస్టులు ఉన్నారని పేర్కొంది.

## పశ్చిమాసియా సంక్షోభంలో తొలి ఆశా కిరణం !



లిస్బన్ : తాజాగా ఇజ్రాయిల్, లెబనాన్‌లోని హిజ్బుల్లా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం పశ్చిమాసియాను ముసురుకొన్న సంక్షోభం నేపథ్యంలో తొలి ఆశా కిరణమని ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటానియో గుటెరస్ వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందంలోని ఇరు పక్షాలు కూడా కాల్పుల విరమణ పట్ల నిబద్ధతను పాటిస్తూ, ఒప్పందాన్ని గౌరవించడం చాలా కీలకమని పేర్కొన్నారు. తన స్వస్థలమైన లిస్బన్‌కు వచ్చిన ఆయన టెలివిజన్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణ ఎలా అమలవుతోందన్న అంశంపై లెబనాన్‌లోని ఐరాస శాంతి పరిరక్షక బలగాలు పర్యవేక్షించడానికి సిద్ధంగా వున్నాయన్నారు. గాజాలో కూడా తక్షణమే కాల్పుల విరమణ జరగాలని ఆయన ఆకాంక్షించారు. నెలల తరబడి అలుముకున్న అంథకారంలో తొలి ఆశా కిరణంగా లెబనాన్‌లో కాల్పుల విరమణ జరిగిందని, ఇది శుభ సూచకమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఘర్షణలకు అపారమైన మూల్యాన్ని చెల్లించిన సామాన్య పౌరులకు ఇది చాలా కీలకమని పేర్కొన్నారు.

## జార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరెన్



న్యూఢిల్లీ: జార్ఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ సంతోశ్ కుమార్ గంగ్వార్ ఆయన చేత ప్రమాణం చేయించారు. నాలుగోసారి ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర రాజధాని రాంచీలోని మొరాబాదీ మైదానంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతపక్షనేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, సమాజ్‌వాదీ పార్టీ(ఎస్‌పీ) చీఫ్ అఖిలేశ్ యాదవ్, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ఆయన భార్య సునీత కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డి.కె శివకుమార్, ఆర్జేడీ నాయకులు తేజస్వీ యాదవ్ సహా పలువురు ఇండియా బ్లాక్ నేతలు హాజరయ్యారు. జార?ండ్‌లో వరుసగా రెండో సారి సీఎంగా గెలిచి, బాధ్యతలు చేపట్టిన ఏకైక ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ కావటం గమనార్హం. సీఎం ప్రమాణస్వీకారోత్సవం సందర్భంగా వీవీఐపీల రాకను దృష్టిలో ఉంచుకొని అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. సంప్రదాయ దుస్తులు ధరించిన గిరిజన బృందాలు వేదిక వద్ద పాటలకు నృత్యాలు చేశాయి. రాంచీలోని స్కూళ్లకు సెలవు ప్రకటించారు. ప్రమాణస్వీకారోత్సవానికి ముందు ఎక్స్ వేదికగా ఆయన బీజేపీని విమర్శించారు.

ఐకమత్యమే మన ఆయుధం. ఇందులో ఎలాంటి సందేహమూ లేదు. మనల్ని ఎవరూ విభజించలేరు. మౌనంగా ఉంచలేరు. వారు(బీజేపీ) మనల్ని వెనక్కి లాగితే, మనం ముందుకు వెళ్తాం. వారు మనల్ని మౌనంగా ఉంచే ప్రయత్నం చేస్తే, మన తిరుగుబాటు స్వరం మరింత పెద్దదవుతుంది. ఎందుకంటే, మనం జార?ండ్‌వాసులం. జార?ండ్‌వాసులు తలవంచరు" అని హిందీలో రాసుకొచ్చారు. "మన పోరాటం ధృఢమైనది. ఎడతెగనిది. పోరాటం తుది శ్వాస వరకు కొనసాగుతుంది" అని పేర్కొన్నారు.

## తిరిగి దక్షిణ లెబనాన్‌కు పయనమైన స్థానికులు

బీరుట్ : ఇజ్రాయిల్, హిజ్బుల్లా కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత, వేలాది మంది గురువారం దక్షిణ లెబనాన్‌కు తిరిగి పయనమయ్యారు. భారీగా కార్లు, వ్యాన్‌లు టైర్ నగరం మీదుగా పయనిస్తున్న దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఇజ్రాయిల్ దాడులతో వేలాది మంది లెబనాన్‌ను విడిచి సురక్షిత ప్రాంతాలకు పారిపోయిన సంగత తెలిసిందే. రెండు నెలల అనంతరం ఓ తండ్రి, కుమార్తెలు తిరిగి కలుసుకున్న దృశ్యాలను జాతీయ మీడియా విడుదల చేసింది. ఈ సందర్భంగా కాల్పుల విరమణను స్వాగతిస్తున్నట్లు ప్రకటించింది. కాల్పుల విరమణతో పలువురు తిరిగి తమ కుటుంబ సభ్యులను కలుసుకుంటున్నారని పేర్కొంది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 5.00 గంటల నుండి 7.00 గంటల వరకు లిటాని నదికి దక్షిణంగా లెబనాన్ నివాసితులను వెళ్లవద్దని ఇజ్రాయిల్ సైన్యానికి చెందిన అరబిక్ ప్రతినిధి హెచ్చరించారు. ఇజ్రాయిల్ దళాలు ఇప్పటికి అక్కడ ఉన్నాయని అన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం.. లిటానికి దక్షిణంగా లెబనాన్ సైన్యం అదనపు దళాలను మోహరించడం ప్రారంభించిందని చెప్పారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని భారత్ స్వాగతించింది. చర్చలు, దౌత్యం ద్వారా ఇరు దేశాల మధ్య సమస్యను పరిష్కరించడానికి తాము మద్దతిస్తామని తెలిపింది. ఇజ్రాయిల్, హిజ్బుల్లా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం బుధవారం తెల్లవారుజాము నుండి అమల్లోకి వచ్చింది. అమెరికా, ఫ్రాన్స్ మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందాన్ని ఇరుపక్షాలు ఆమోదించాయి.

# చక్కని ఆరోగ్యం



## రోజుకో స్పూన్ తింటే అమేజింగ్ అంతే

చలికాలంలో పొడి వాతావరణం కారణంగా రోగాల బారిన పడే ప్రమాదముంది. జలుబు,దగ్గు, శ్వాసకోస సమస్యలు,గొంతు నొప్పి వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఇంకా ఎన్నో ఆరోగ్య సమస్యలు వెంటాడుతాయి. ఆరోగ్యమే మహాభాగ్యం ఉంటారు.చలికాలంలో పొడి వాతావరణం కారణంగా రోగాల బారిన పడే ప్రమాదముంది. జలుబు,దగ్గు, శ్వాసకోస సమస్యలు,గొంతు నొప్పి వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఇంకా ఎన్నో ఆరోగ్య సమస్యలు వెంటాడుతాయి. ఆరోగ్యమే మహాభాగ్యం ఉంటారు. ప్రస్తుత బిజీ లైఫ్ స్టైల్‌లో ప్రతి ఒక్కరికి ఆరోగ్యంగా ఉండటం ఎంతో ముఖ్యం. ఆరోగ్యంగా లేకపోతే ఆర్థికంగా, శారీరకంగా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక చలికాలం మొదలైంది. చలికాలంలో పొడి వాతావరణం కారణంగా రోగాల బారిన పడే ప్రమాదముంది. జలుబు, దగ్గు, శ్వాసకోస సమస్యలు, గొంతు నొప్పి వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఎన్నో ఆరోగ్య సమస్యలు వెంటాడుతాయి. ఇలాంటి ఆరోగ్య సమస్యలకు చెక్ చెప్పడానికి కొన్ని ఫుడ్స్ ఆహారంలో చేర్చుకోవాలి. వంటింట్లో దొరికే చిన్న గింజలు ఎన్నో వ్యాధుల పనిపడతాయి. చలికాలంలో ఈ గింజల్ని ఒక స్పూన్ తింటే చాలు. కొలెస్ట్రాల్ తగ్గడంతో పాటు షుగర్ కూడా కంట్రోల్ అవుతుంది. ఇంతకీ ఆ గింజలు ఏంటి అనుకుంటున్నారు. నువ్వులు. అవును మీరు వింటున్నది నిజమే.! ఈ చిన్న గింజల్లో ఒక గ్లాస్ పాల కంటే 8 రెట్లు కాల్షియం ఎక్కువగా ఉంది. కాల్షియం మాత్రమే కాదు. నువ్వుల్లో ప్రోటీన్, ఫైబర్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, మెగ్నీషియం, ఐరన్, జింక్స్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నువ్వుల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. చలికాలంలో ఒక స్పూన్ నువ్వులు తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం. నువ్వులు.. కొలెస్ట్రాల్ స్థాయిల్ని తగ్గించడంలో ముందుంటాయి. అధిక కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరిడ్‌తో బాధపడేవాళ్లు.. మీ ఆహారంలో నువ్వులు భాగం చేసుకుంటే సరిపోతుంది. హార్ట్ పేషెంట్ అయితే.. నువ్వులు తీసుకోవడం చాలా లాభం. ఎందుకంటే నువ్వులు చెడు కొలెస్ట్రాల్ స్థాయిల్ని తగ్గిస్తాయి.

## పోషకాల గని తాటి బుర్రగుంజు..



తాటి చెట్టును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కల్పవృక్షమని ఎందరో కవులు పలు సందర్భాల్లో అభివర్ణించారు. ఇందుకు కారణం కూడా ఉంది..ఎందుకంటే తాటి చెట్టులోని ప్రతి భాగము ఉపయోగకరమైనది కాబట్టే తాటి చెట్టును కల్పవృక్షంగా కవులు వర్ణిస్తారు. అలాంటి తాటి చెట్టు పిందె దశ నుండి చివరి దశ వరకు ప్రతిదీ మనకు పోషకాహారాన్ని అందించేదిగా చెబుతారు. అందులో ఒకటి తాటి బుర్రగుంజు.. తాటి పిందె దశలో కల్లును, 2వ దశలో రుచికరమైన ముంజులను,3వ దశలో అమోఘమైన సువాసనతో రుచికరమైన తాటి పండ్లను, చివరి దశలో తాటి బుర్ర నుండి గుంజు రుచికి రుచి అమోఘమైన పోషకాల గని. అందుకే పల్లెటూరు వాసులకు ఏడాదికి ఒకసారి దొరికే పోషకాల గని. బుర్రగుంజులో తక్కువ క్యాలరీస్ ఉండి, ఫైబర్ ఎక్కువగా ఉండటంతో జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుందని చెబుతారు. తాటిబుర్ర గుంజు తీపితనం తక్కువ, కమ్మదనం ఎక్కువగా ఉండటంతో షుగర్ వ్యాధిగ్రస్తులు కూడా తినవచ్చని డాక్టర్లు చెబుతున్నారు. పల్లెటూర్లలో నాగుల చవితి వచ్చిందంటే తేగలతో పాటు, తాటి బుర్రగుంజును కూడా అమృతంలా లాగించేస్తుంటారు. పూర్వికులు ఎటువంటి క్రిమిసంహారక మందులు వాడని బుర్ర గుంజును తినడం వల్లే నూటికి నూరేళ్లు ఆరోగ్యంగా బ్రతికే వారని మన పెద్దలు చెబుతున్నారు. నేడు పల్లెటూరి వాసులకు దొరికే అమృతం లాంటి తాటి బుర్ర గుంజు ఈ మధ్యకాలంలో హైవేల పక్కన అమ్మడం విశేషం%౯% సంవత్సరానికి ఒకసారి దొరికే తాటి బుర్ర గుంజును తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. పల్లెటూర్లలో అయితే పొలం గట్లలో వేసిన తాటికాయలు బుర్రగుంజులా మారి.. తర్వాత తేగలుగా విక్రయిస్తుంటారు. బుర్రగుంజులో పోషకాలు ఎక్కువగా ఉండటం వల్ల వారానికి ఒకసారి గానీ, వారానికి మూడు రోజులు గాని తినడం వల్ల ఆరోగ్యకరమైన పోషకాలు అందుతాయని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల చాలా ఉపయోగాలు ఉండడం వల్ల వీటిని తినమని డాక్టర్లు కూడా సూచిస్తున్నారు.

## ఇది కొత్తిమీర కాదు, అలాంటిదే..
## బోలెడన్నీ లాభాలు..!



ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్ల వల్ల గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు సర్వసాధారణంగా మారాయి.. దీని వల్ల గుండెల్లో మంట, నెర్వస్ నెస్, విశ్రాంతి లేకపోవడం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. దీనిని నివారించడానికి తక్షణ చికిత్స చాలా ముఖ్యం. ప్రతిరోజూ రాత్రి ఒకగ్లాసు సెలరీ జ్యూస్‌ను తాగితే చాలా సమస్యల నుంచి బయటపడొచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. అసలు సెలరీ అంటే ఏమిటి..? సెలరీ అనేది అపియాసి కుటుంబానికి చెందిన కూర. ఇది చూడడానికి కొంచెం కొత్తిమీరలా ఉంటుంది. సెలరీలో పోషకాలు అధికంగా ఉంటాయి. దీనిలో ఫైబర్ కంటెంట్ సమృద్ధిగా ఉంటుంది. విటమిన్ కె, సి, పొటాషియం, ఫోలేట్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. సెలరీ జ్యూస్ తరచూ తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని, శరీరానికి కావలసిన పోషకాలు అందించవచ్చని నిపుణులు అంటున్నారు. సెలరీ జ్యూస్‌ని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల పొట్ట సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. సెలరీలో థైమోల్ అనే మూలకం ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తుంది. సెలరీ కడుపులో ఉన్న యాసిడ్‌ను తటస్థీకరించడంలో సహాయపడుతుంది. ఇది గుండెల్లో మంట, అసిడిటీ వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. సెలరీ ఎసిడిటీ సమయంలో కలిగే భయం, విశ్రాంతి లేకపోవడం నుండి కూడా ఉపశమనాన్ని అందిస్తుంది. ఊబకాయంతో బాధపడేవారికి కూడా సెలరీ చాలా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది. ఇదీ కాకుండా, ఫంగల్ ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో కూడా సెలరీ సహాయపడుతుంది. ఇది మాత్రమే కాదు, సెలరీ మహిళలకు కూడా చాలా ఉపయోగకరం. ఇది పీరియడ్స్ సమయంలో కడుపు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. సెలెరీలో అధిక స్థాయిలో ఆండ్రోస్టెనోన్, ఆండ్రోస్టెనాల్ ఉన్నాయి. ఇవి పునరుత్పత్తి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పురుషులు, స్త్రీలలో సంతానోత్పత్తిని పెంచుతాయి. మీరు జుట్టు సమస్యలతో బాధపడుతుంటే మీరు ఆకుకూరలను తినవచ్చు. ఇది జుట్టును బలంగా, మందంగా చేస్తుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది మీ శరీరంలో మంటను నివారిస్తుంది. అనారోగ్యాల నుండి రక్షిస్తుంది. ఈ ఆకుపచ్చ కూరగాయలలో యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి ఆక్సీకరణ నష్టాన్ని నివారిస్తాయి.జీర్ణక్రియను ప్రోత్సహిస్తాయి. ఇందులో అపియుమాన్ అనే సమ్మేళనం ఉంది. ఇది అల్సర్, జీర్ణ సమస్యల వంటి కడుపు సమస్యలను నివారిస్తుంది. అధ్యయనాల ప్రకారం, సెలెరీ రక్తపోటు స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది.

## పనస గింజలు తింటే..
## ఇన్ని లాభాలా..!



పనస పండు.. దాదాపు అందరికీ తెలుసు.. దాని రుచి, సువాసన మనకు అంత దూరం నుంచే నోరూరించేలా చేస్తుంది. రుచికి మాత్రమే కాదు.. పనస పండు ఆరోగ్యానికి కూడా చాలా మంచి చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అయితే, చాలా మంది పనస తొనలు తిని.. గింజలు పడేస్తుంటారు. పనస పండులోని పోషకాలతోపాటు.. వాటి గింజల వల్ల కలిగే ఉపయోగాలను కూడా మనం తెలుసుకోవాలి. పనస గింజల్లో బోలెడు పోషకాలుంటాయని, దీని గింజలు కూడా మీ శరీరానికి అద్భుతాలను చేస్తాయని నిపుణులు చెబుతున్నారు.

అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. పనస గింజల్లో ప్రొటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఒమేగా3, ఒమేగా 6 వంటి వాటితో పాటు విటమిన్లు A,C,E,B, ఇనుము, మెగ్నీషియం, పొటాషియం, జింక్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. పనస గింజలలో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుందని.. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.పనస గింజలలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడానికి మేలు చేస్తుంది. పనస గింజలలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయని.. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. పనస గింజల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. పనస గింజలలో ఉండే మెగ్నీషియం, పొటాషియం గుండె ఆరోగ్యానికి ముఖ్యమైన ఖనిజాలు. పొటాషియం రక్తనాళాలను సడలించి గుండె వ్యవస్థను మెరుగ్గా ఉంచుతుందని వివరిస్తున్నారు. పనస గింజలలోని యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించేలా చేస్తాయి.బరువు తగ్గాలనుకునే వారికి పనస గింజలు తీసుకుంటే చక్కటి ఫలితం ఉంటుంది. ఎందుకంటే పనస గింజలలోని ఫైబర్.. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. తద్వారా అతిగా తినడాన్ని నివారించడంలో, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. పనస పండు గింజలలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎర్రరక్తకణాలను పెంచడంలో సహాయపడుతుంది.

## ఇది పండు కాదు.. పోషకాల పవర్ హౌస్..



పండ్లలో అనేక రకాల విటమిన్లు, పోషకాలు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. వీటితో ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు... ఇంకా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.. అలాంటి పండ్లను మోసంబి ఒకటి.. ఈ పండును డైలీ ఆహారంలో భాగం చేసుకుంటే ఆరోగ్యానికి తిరుగుండదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రకృతిలో లభించే ఎన్నో రకాల పండ్లు మన ఆరోగ్యానికి బోలెడన్ని ప్రయోజనాలను అందిస్తాయి.. వాస్తవానికి పండ్లలో అనేక రకాల విటమిన్లు, పోషకాలు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. వీటితో ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు.. ఇంకా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.. అలాంటి పండ్లలో మోసంబి ఒకటి. దీనిని బత్తాయి – నారింజ అని కూడా అంటారు. అయితే.. నారింజకు భిన్నంగా మోసంబి పచ్చిగా.. తీపి-పుల్లని రుచితో ఉంటుంది. మోసంబిలో విటమిన్ సి, పొటాషియం, ఫైబర్, మెగ్నీషియం, ఐరన్, ఫాస్పరస్, కాల్షియం వంటి శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. దీంతోపాటు మోసంబిని విటమిన్ సి పవర్ హౌస్ అని కూడా అంటారు.. అందుకే.. చాలామంది ఉదయాన్నే లేదా వీలు దొరికినప్పుడల్లా మోసంబి జ్యూస్ తాగుతుంటారు.. ఈ మోసంబిలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని.. సహజ ద్రవాలు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్న ఈ పండును డైలీ ఆహారంలో భాగం చేసుకుంటే ఆరోగ్యానికి తిరుగుండదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పోషకాల పవర్ హౌస్: విటమిన్ సి, విటమిన్ ఎ, ఫైబర్ మంచి మొత్తంలో ఉంటాయి.. ఇవి మీ శరీరానికి మేలు చేస్తాయి.. మోసంబి వినియోగం వల్ల శరీరంలో అనేక పోషకాల లోపం ఉండదు.. దీంతోపాటు ఆరోగ్యం మెరుగుపడుతుంది.. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది: మోసాంబిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది.. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. జలుబు, దగ్గు, ఫ్లూ, ఇతర వైరల్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది: మోసంబి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది.. మిమ్మల్ని తేలికగా, చురుకుగా ఉంచుతుంది. బరువు తగ్గుతుంది: మోసంబి తినడం లేదా జ్యూస్ తాగడం వల్ల.. ఇది పెరుగుతున్న బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది.. ఎందుకంటే ఇది తక్కువ కేలరీల ఆహారం. ఇది పొట్ట, నడుము చుట్టూ కొవ్వును కరిగిస్తుంది.. ఫిట్‌నెస్‌పై ఆందోళనతో ఉన్నవారు మోసంబి జ్యూస్‌ను తప్పనిసరిగా తాగాలి. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: మోసంబి మీ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది ఉద్రిక్తత, ఒత్తిడిని తొలగించడంలో సహాయపడుతుంది. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విషయంలో ఇది ఔషధం కంటే ఇది తక్కువ కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు..

## యువతలో గుండెపోటు ఎందుకు ?



మారుతున్న జీవన విధానంలో గుండెపోటుతో మరణించే వారి సంఖ్య పెరుగుతోంది. ప్రస్తుతం లైఫ్ స్టైల్ కారణంగా గుండె సంబంధిత వ్యాధులు వస్తున్నాయి. ఇప్పుడున్న రోజుల్లో ఆరోగ్యంగా ఉండేందుకు ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి.. ఇటీవల కాలంలో గుండెపోటుతు మరణించే వారి సంఖ్య పెరిగిపోతోంది. గుండెపోటు ఎప్పుడు వస్తుందో? తెలియని పరిస్థితి. యువకులను సైతం వదలడం లేదు. ఆరోగ్యంగా ఉన్నారనుకున్న సెలబ్రెటీలు, క్రికెట్ ప్లేయర్లు దీనిబారిన పడుతున్నారు. తాజాగా పుణె వేదికగా ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో ఓ క్రికెటర్ మైదానంలోనే కుప్పకూలి ప్రాణాలు వదిలాడు. అప్పటివరకూ తమతో ఆడుతున్న ఆటగాడు ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. 35 ఏళ్ల ఇమ్రాన్ పటేల్ ఓపెనర్‌గా క్రీజ్‌లోకి వచ్చాడు. కాసేపటికే ఎడమవైపు ఛాతీలో నొప్పిగా ఉందంటూ సహచరులకు చెబుతూ కుప్పకూలాడు. అయితే గుండెపోటుతో మృతి చెందినట్లు గుర్తించారు. ఇలా యువతలో గుండెపోటు కేసులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఈ రోజుల్లో యువతలో గుండెపోటు కేసులు ఎందుకు పెరుగుతున్నాయి.. దాని నుండి రక్షించువడం ఎలా అనే విషయాలను తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. ఒత్తిడి: బాధ్యతల బారం లేదా ఇతర కారణాల వల్ల, ఎవరైనా ఒత్తిడి సమస్యను ఎదుర్కొంటారు. ఒత్తిడి పెరిగితే అది డిప్రెషన్ వంటి తీవ్రమైన సమస్యలను సృష్టిస్తుంది. దీంతో చాలా మంది యువతలో ఒత్తిడి కారణంగా గుండెపోటు వస్తుంది. ఆహారం: ఇప్పుడున్న బిజీ లైఫ్‌లో చాలా మంది యువత తమ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టలేకపోతున్నారు. చాలా సార్లు ప్రజలు బయటి నుంచి జంక్ ఫుడ్, ఆయిల్ ఫుడ్ తినేందుకు ఆసక్తి చూపుతుంటారు. ఈ రకమైన ఆహారం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది. వీటిని అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో అధిక బీపీ, ఇతర సమస్యలు తలెత్తుతాయి. దీని కారణంగా గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. జీవనశైలి: నేటి యువతలో చాలా మంది జీవనశైలి చాలా చెడిపోయింది.

# సినిమా

## తలైవా బర్త్ డే స్పెషల్.. జైలర్ 2 షూటింగ్ షురూ అయ్యే టైం ఫిక్స్

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్  కాంబోలో వచ్చిన జైలర్ బాక్సాఫీస్ ఏ స్థాయిలో షేక్ చేసిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ సూపర్ హిట్ చిత్రానికి సీక్వెల్ జైలర్ 2 కూడా వస్తుందని తెలిసిందే. చాలా రోజుల తర్వాత ఆసక్తికర వార్త ఒకటి తెరపకి వచ్చింది. సీక్వెల్ షూటింగ్‌కు అంతా రెడీ అయినట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. తాజా టాక్ ప్రకారం జైలర్ 2 ప్రోమో షూట్‌ను డిసెంబర్ 5న జరుపనున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు తలైవా పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 12న జైలర్ 2 ప్రోమోతోపాటు కూలీ న్యూ లుక్ పోస్టర్‌ను విడుదల చేసేందుకు రెడీ అవుతున్నట్టు సమాచారం. ఇదే నిజమైతే అభిమానులు, మూవీ లవర్స్‌కు పండగే అని చెప్పొచ్చు. జైలర్ 2 స్క్రిప్ట్ వర్క్ పూర్తయిందని ఇప్పటికే నెల్సన్ దిలీప్ కుమార్ క్లారిటీ ఇచ్చాడని తెలిసిందే. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి , మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించారు. మరి వీరంతా సీక్వెల్‌లో కూడా ఉంటారా..? అనేది తెలియాల్సి ఉంది. దీనిపై మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. రజినీకాంత్ మరోవైపు లోకేశ్ కనగరాజ్ డైరెక్ట్ చేస్తున్న కూలీ సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ మూవీ 2025లో గ్రాండ్‌గా విడుదల కానుంది.





## ఓటీటీలో కిరణ్ అబ్బవరం క చాలా స్పెషల్

టాలీవుడ్ యువ హీరో కిరణ్ అబ్బవరం రీసెంట్‌గా క సినిమాతో ప్రేక్షకులను పలుకరించాడని తెలిసిందే. 1970స్ ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం నేపథ్యంలో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా పాన్ ఇండియా కథాంశంతో వచ్చిన ఈ చిత్రం ఈ మూవీ తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా రిలీజై హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ మూవీని థియేటర్లలో మిస్సయిన వారి కోసం డిజిటల్ ఎంట్రీ అప్‌డేట్ వచ్చేసింది. ప్రస్తుతం క పాపులర్ ఓటీటీ ప్లాట్‌పాం ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రేక్షకులకు అద్భుతమైన విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు క డాల్బీ విజన్‌లో సందడి చేస్తుండటం విశేషం. ఈటీవీ విన్‌లో డాల్బీ విజన్‌లో స్ట్రీమింగ్ అవుతున్న తొలి సినిమాగా అరుదైన ఫీట్ నమోదు చేసింది క. ఇంకేంటి మరి డాల్బీ విజన్‌లో మీరూ చూసేయండి. సుజిత్–సందీప్ డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో 2018 ఫేం తాన్వి రామ్, గం గం గణేశా ఫేం నయన్ సారిక ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషించారు. వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కించిన ఈ మూవీకి శ్యామ్ సీఎస్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించాడు.



## నానితో కలెక్షన్ కింగ్ ఫైట్

సరిపోదా శనివారం సినిమా సక్సెస్‌తో ఫుల్ జోష్ మీదున్నాడు టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నటిస్తోన్న %ఛీుఅఆ గాంవశ్రీు% 2. హింస, రక్తపాతం, తుపాకులు. గ్లోరీ, ఒక మనిషి.. అంటూ ది ప్యారడైజ్ (%ఏఎజు్రాూ=ూణ×ూజు%) టైటిల్ లుక్ విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్న ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. త్వరలోనే నాని సెట్స్‌లో జాయిన్ కాబోతున్నాడు. కాగా ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు మెయిన్ విలన్‌గా కనిపించబోతున్నాడట. అంతేకాదు మరో పాపులర్ తెలుగు యాక్టర్ కీ రోల్‌లో నటిస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఇంతకీ ఎవరా నటుడనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఇదే నిజమైతే సిల్వర్ స్క్రీన్‌పై మోహన్ బాబు–నాని పోరు ఎలా ఉండబోతున్నది సర్వత్రా ఉత్కంఠ రేకెత్తిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. హై ఎనర్జిటిక్ యాక్షన్ ప్యాక్‌డ్ రోల్‌లో కనిపించబోతున్నాడట. భారీ స్థాయిలో రాబోతున్న ఈ సినిమా హీరోయిన్, ఇతర వివరాలకు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



## నువ్వేంట్రా ఇలా యెధవలా తయారయ్యావ్.. అల్లరి నరేశ్ బచ్చలమల్లి టీజర్

అల్లరి నరేశ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం బచ్చలమల్లి సుబ్బు మంగాదేవి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోంది. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 20న థియేటర్లలో సందడి చేయనుంది. ప్రమోషన్స్‌లో భాగంగా టీజర్ విడుదల చేశారు మేకర్స్. కావేరి నీతో మాట్లాడాలి.. నాకు సిగరెట్ అలవాటుంది.. మందు అలవాటుంది.. అప్పుడప్పుడు అమ్మాయిల అలవాటు కూడా ఉంది.. అల్లరి నరేశ్ హీరోయిన్‌కు చెప్పే డైలాగ్స్‌తో షురూ అయింది టీజర్. మీ నాన్నేదో నిన్ను గొప్పోడిని చేయాలనుకుంటే నువ్వేంట్రా ఇలా యెధవలా తయారయ్యావంటున్నాడు రావు రమేశ్. నేను ఎవ్వరి కోసం మారను. నాకు నచ్చినట్టు బతుకుతా అంటూ సాగుతున్న సీన్లు బచ్చలమల్లి క్యారెక్టర్ ఎలా ఉండబోతుందో చెబుతూ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. ఇప్పటికే అల్లరి నరేశ్ సిగరెట్ తాగుతూ సీరియస్ మూడ్‌లో ఉన్న పోస్టర్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో అమృతా అయ్యర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.హాస్యా మూవీస్ బ్యానర్‌పై రాజేశ్ దండా, బాలాజీ గుప్తా సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీకి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నాడు. రావు రమేశ్, హరితేజ, ప్రవీణ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# గంజాయికి ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారింది

-మొదటిపేజీ తరువాయి

సర్టిఫికెట్ ఉందని చెప్పడం తనకు ఆశ్చర్యం కలిగించిందన్నారు.ఏపీకి 975 కిలోమీటర్ల తీరం కలిగి ఉంది. తీర ప్రాంతం మనకు ఎంత బలమో, అంత బలహీనత. గతంలో విశాఖపట్నానికి ఘాజీ అనే పాకిస్తాన్ సబ్ మెరైన్ రావడానికి నిదర్శనం. విదేశాల నుంచి ఆర్డీఎక్స్ దిగుమతి చేసుకోవచ్చు. గ్యాస్ నిక్షేపాల లాంటి సంస్థలు ఉన్నాయి. వంద కిలోల ఆర్డీఎక్స్ తీసుకొచ్చినా చూసే నాథుడే లేడు. ఇది కేవలం బియ్యానికి సంబంధించిన విషయం కాదు. పాకిస్తాన్ ఉగ్రవాది కసబ్ లాంటి వాళ్లు కరాచీ నుంచి ఎలా వచ్చారు. మనకు తూర్పు తీరంలో సముద్రమార్గంలో రక్షణ లేదు. ఎస్పీకి మొదటినుంచీ చెబుతున్నా. వారి నుంచి మాకు కనీసం రిపోర్టు రాలేదు. కలెక్టర్, కొండబాబు, సివిల్ సప్లైస్ చైర్మన్ సుధీర్ లాంటి వారు ఎంతో కొంత బియ్యాన్ని పట్టుకుని ఉక్కుపాదం మోపుతున్నారు. – ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్స్టెల్లా అనే షిప్‌లో టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యాన్ని అధికారులు సీజ్ చేశారని, దీని మీద చర్యలు తీసుకోవాలని చూస్తే ఇది పెద్ద నెట్‌వర్క్ అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఈరోజు తనకు షెడ్యూల్ లేకున్నా, ఢిల్లీ నుంచి వచ్చాక కాకినాడ పోర్టుకు తాను వస్తానని తెలియగానే రావొద్దు సార్ వేలాది జీవితాలు దీని మీద ఆధారపడి ఉన్నాయని ఫోన్లు, మెస్సేజ్‌లు వచ్చాయని పవన్ కళ్యాణ్ తెలిపారు. డిప్యూటీ సీఎం అయిన తనకే కాకినాడ పోర్టులో స్టెల్లా అనే ఓడను పరిశీలించేందుకు అధికారులు సహకరించడం లేదని సంచలన విషయాలు చెప్పారు. నాదెండ్ల మనోహర్ దీనిపై పోరాటం చేస్తే విషయం వెలుగులోకి వచ్చినా, చర్యలు తీసుకోవడానికి వీలు కావడం లేదంటే.. ఇది చాలా పెద్ద నెట్‌వర్క్ అన్నారు.ఏపీ నుంచి



విదేశాలకు కాకినాడ పోర్టు ద్వారా అక్రమంగా టన్నుల కొద్దీ బియ్యం తరలించడాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం నాడు కాకినాడ పోర్టుకు వెళ్లి తనిఖీలు చేపట్టి.. అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న సీజ్ చేసిన బియ్యాన్ని పరిశీలించారు. కాకినాడ పోర్టులో సీజ్ చేసిన టన్నుల కొద్ది బియ్యాన్ని పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న తరువాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడారు.2019 నుంచి 2024 మధ్య కాలంలో అక్రమంగా బియ్యం తరలించారని ఆరోపించారు. నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో ఆరోజు డ్రోన్ విజువల్స్ తీసి ప్రపంచానికి తెలిసేలా చేశాం. ఇప్పుడు కాకినాడ పోర్టుకు 1000 నుంచి 1100 లారీల బియ్యం వస్తుంది. ఇక్కడి నుంచి ప్రపంచానికి బియ్యం సరఫరా అవుతుంది. కానీ కాకినాడ పోర్టుకు కేవలం 16 మంది సెక్యూరిటీ ఉన్నారు. నాదెండ్ల మనోహర్ బియ్యం పట్టుకుని కేసులు పెట్టించి సీరియస్ అయితే అధికారులు స్పందిస్తున్నారు. తూర్పు తీరంలో దేశ భద్రతకు ముప్పు పొంచి ఉందని, వందల కిలోల ఆర్డీఎక్స్ మన దేశంలోకి తీసుకువచ్చినా పట్టించుకునే నాథుడు లేడన్నారు. భద్రత పెంచాల్సిన అవసరం ఉందని, ప్రధాని మోదీతో ఈ విషయంపై ఏపీ ప్రభుత్వం మాట్లాడుతుందని పవన్ కళ్యాణ్

# అందుకు వైఎస్ జగన్‌కి ఆస్కార్ ఇవ్వాలి

-మొదటిపేజీ తరువాయి

ఒప్పందానికి దేశంలో ఏ రాష్ట్రం ముందుకు రాకుంటే.. ఆగమేఘాల మీద ఒప్పందానికి మీరు ముందుకు వచ్చినందుకు మీకు అవార్డులు ఇవ్వాలా ?

ట్రాన్స్మిషన్ ఛార్జీల భారం అక్కడ ఇక్కడ లేకుంటే గుజరాత్‌కి ఇచ్చిన రేటు ప్రకారం ఏపీకి రూ 1.99 పైసలకు అదానీ ఎందుకు ఇవ్వలేదు ? రూ.2.49 రేటుకు మీరెందుకు ఒప్పుకున్నారు ? ట్రాన్స్మిషన్ ఛార్జీలు గరిష్ఠంగా యూనిట్ రూ.1.70 పైసలు పడతాయని మీ హయాంలోనే ఇంధన శాఖ చెప్తుంటే ఎటువంటి ఛార్జీలు లేవని చెప్పే మీ మాటలు శుద్ధ అబద్ధం కాదా ? ఒక ముఖ్యమంత్రిని ఒక వ్యాపారవేత్త అధికారికంగా కలిస్తే గోప్యత పాటించడం దేశంలో ఎక్కడైనా ఉందా ? దమ్ముంటే జగన్ మోహన్ రెడ్డి గారు సమాధానం చెప్పాలి.

నిజమే.. అదానీతో మీ ఒప్పందం రాష్ట్రంలోనే కాదు అంతర్జాతీయంగా చరిత్ర. అదానీ కలవడం ఒక చరిత్ర. రూ.1750 కోట్లు నేరుగా ముఖ్యమంత్రికి ముడుపులు ఇవ్వడం చరిత్ర. ఎవడు కొనేందుకు ముందుకు రాని విద్యుత్‌ను బంపర్ ఆఫర్‌గా ప్రకటించుకోవడం చరిత్ర. గంటల్లోనే క్యాబినెట్ పెట్టడం చరిత్ర. ప్రజా అభిప్రాయం లేకుండా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం చరిత్ర. అదానీ కోసం అన్ని టెండర్లు రద్దు చేయడం చరిత్ర. ఒక వ్యక్తి స్వప్రయోజనాల కోసం ఏపీ రాష్ట్ర ప్రజల నెత్తిన రూ.1.67 లక్షల కోట్ల



భారాన్ని మోపడం చరిత్ర. ప్రపంచం మొత్తం ఇప్పుడు తమరి అవినీతి గురించి మాట్లాడుకోవడం మీ గొప్ప చరిత్ర. భూగోళం అవినీతి పరుల జాబితాలో మీపేరు చేరడం మీకు పెద్ద చరిత్ర. అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన రిపోర్ట్ లో నాపేరు ఎక్కడుందని బుకాయించే జగన్... ఆంధ్రప్రదేశ్ చీఫ్ మినిస్టర్ అంటే ఆనాడు మీరు కారా.. ఆ కుర్చీలో మీరు కాకుండా మిమ్మల్ని నడిపించే వాళ్లు కూర్చున్నారా..? ఇదేం ఆఫ్ బేస్ట్ నాలెడ్జ్ ? ఇదేం అహంకారపు తిరస్కరణ సమాధానం..? మీరు అవినీతి చేశారని చెప్పింది మేము కాదు. అమెరికా అధికారిక దర్యాప్తు సంస్థలు ఎఫ్‌బీఐ, ఎస్ఈసీ స్వయంగా రిపోర్ట్ ఇచ్చాయి. సోలార్ పవర్ ఒప్పందాల్లో రూ.1750 కోట్లు ఏపీ చీఫ్ మినిస్టర్‌కి ఇచ్చారని తమ దర్యాప్తు లో కుండబద్దలు కొట్టాయి. ముడుములు ముట్టాకే ఒప్పందాలు చేసుకున్నారని ఓ వంద పేజీల రిపోర్ట్ కూడా ఇచ్చాయి. వివిధ సోర్స్ ల నుంచి సాక్ష్యాలు, ఆధారాలు సమీకరించాం అని రిపోర్ట్ లో స్పష్టంగా పేర్కొన్నాయి.

గత టీడీపీ ప్రభుత్వం ఎక్కువ ధరకు పీపీఎల్ చేసుకుందని, రూ.35వేల కోట్ల భారం వేసిందని చెప్పే మీరు..అధికారంలోకి వచ్చాక గాడిదలు కాశారా ? టెండర్లు రద్దుతో ఎందుకు సరిపెట్టారు ? ఎందుకు విచారణ జరిపించలేదు ? లాంగ్ స్టాండ్ ఒప్పందాలతో నష్టమని తెలిసి అదానీకి 25 ఏళ్లు రాష్ట్రానికి తాకట్టు పెట్టినప్పుడే మీకెంత ముట్టాయో అర్థమవుతోంది. గంగవరం పోర్టును అడ్డికి పావుసేరు లెక్కన రూ.640 కోట్లకే అమ్మినప్పుడే మీ ముడుపుల బంధం ఏపాటితో తెలిసిపోయింది. రాష్ట్రాన్ని బ్లాంక్ చెక్కులా అదానీకి కట్టబెట్టినప్పుడే మీ వాటాల సంగతి తేలిపోయింది. నిజంగా అదానీతో చేసుకున్న ఒప్పందంలో అవినీతి లేకుంటే, అదానీతో రహస్య ఒప్పందాలు జరగకుంటే, అమెరికా దర్యాప్తు సంస్థలు మీ మీద తప్పుడు ఆరోపణలు చేసి ఉంటే, మీరు అదానీ వల్ల ఆర్థికంగా లబ్ధి పొందలేదు అని బైబిల్ మీద ప్రమాణం చేయండి. దమ్ముంటే జగన్ మోహన్ రెడ్డి ఈ సవాల్‌ను స్వీకరించాలి" అని షర్మిల ట్వీట్ చేశారు.

# జనవరి నుంచీ రాజధానిలో పనులు ప్రారంభం

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతంలో పనులు వచ్చే ఏడాది జనవరి నుంచి ప్రారంభమవుతాయని మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు. అమరావతి ప్రాంతంలో పలు సంస్థలకు భూ కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సమావేశమైంది. ఈ సందర్భంగా కేబినెట్ సబ్ కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వాటి వివరాలను మంత్రి పొంగూరి నారాయణ వివరించారు.

ఈఎస్ఐ ఆసుపత్రితో పాటు మెడికల్ కాలేజీ ఏర్పాటుకు 20 ఎకరాలు కేటాయింపునకు సబ్ కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్స్ అండ్ డిజైన్‌కు 5 ఎకరాలు కేటాయించినట్లు చెప్పారు. ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీకి 0.8 ఎకరాలు కేటాయించామని చెప్పారు. ఇక బసవ తారకం క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కు 15 ఎకరాలు కేటాయించామని వివరించారు. ఎల్ అండ్ టీ (లార్సన్ అండ్ టర్బో) స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌కి 5 ఎకరాలు కేటాయించామన్నారు. బ్రహ్మకుమారి ఎడ్యుకేషన్ సొసైటీకి 10 ఎకరాలు కేటాయించామని తెలిపారు.

టీటీడీకి గతంలో కేటాయించిన 25 ఎకరాలకు కేబినెట్ సబ్ కమిటీ పూర్తి అంగీకారం తెలిపిందని వివరించారు. గతంలో 131 మందికి భూములు ఇచ్చామని.. వాటితో పాటు కొత్త వారికి కూడా భూములు ఇస్తున్నామని తెలిపారు. అయితే గతంలో ఇచ్చిన వారికి అప్పటి ధరలకే భూములు



ఇస్తున్నామన్నారు. ధరల అంశంలో ఒక పాలసీ తయారు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి నారాయణ స్పష్టం చేశారు. వచ్చే నెలాఖరులోగా భూకేటాయింపులు పూర్తవ్వాలని ఉన్నతాధికారులను ఇప్పటికే ఆదేశించామని చెప్పారు. ఈ డిసెంబరు నెలాఖరుకల్లా 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లు, మిగతా టవర్ల నిర్మాణాలకు టెండర్ల ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. వచ్చే జనవరి నుంచీ రాజధానిలో పనులు ప్రారంభమవుతాయని మంత్రి పి.నారాయణ వెల్లడించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కేటాయించిన పలు సంస్థలకు సమయం ముగియడంతో మరోసారి వాటి గడువు పొడిగించినట్లు చెప్పారు.

2014లో రాష్ట్ర విభజన జరిగింది. అదే సమయంలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వం కొలువు తీరింది. రాజధాని లేని రాష్ట్రం కావడంతో.. రాజధాని కోసం అన్వేషణ సాగింది. ఆ క్రమంలో రాజధానిగా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని తుళ్లూరు ప్రాంతంలోని మొత్తం 29 గ్రామాలను ఎంపిక చేసి.. దానినికి అమరావతి అని పేరు పెట్టారు. ఇక రైతులను ఒప్పించి పంట భూములను వారి నుంచి తీసుకునేందుకు నాటి ప్రభుత్వం మహాయజ్ఞమే చేసిందని చెప్పాలి. రాజధాని అమరావతికి శంకుస్థాపన జరిగి. నిర్మాణాలు ఊపందుకున్నాయి. ఇంతలో 2019 ఎన్నికలు రానే వచ్చాయి. ఈ ఎన్నికల్లో రాష్ట్ర ఓటరు వైసీపీకి పట్టం కట్టాడు. దీంతో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా పాలన పగ్గాలు చేపట్టారు.అనంతరం రాష్ట్రానికి మూడు రాజధానులంటూ ప్రకటన చేశారు. దీంతో రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులు ఆందోళన బాట పట్టారు. నాటి నుంచి వారు చేపట్టిన ఆందోళనలు, నిరసనలు, పాదయాత్రలు చేసినా.. వైసీపీ ప్రభుత్వ పెద్దల మనస్సు మాత్రం కరగలేదు. మళ్లీ 2024లో ఎన్నికలు రానే వచ్చాయి. దీంతో కూమిటికి ఓటరు పట్టం కట్టారు. దాంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో అమరావతికి పూర్వ వైభవం రానే వచ్చింది. రాజధానిలో నిర్మాణాలే కాదు.. ఆంధ్ర రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం సైతం ఊపందుకుంది. ఇక రాజధాని అమరావతి ప్రాంతంలో భూ కేటాయింపులపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ.. శుక్రవారం సమావేశమైంది. అందులోభాగంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

## డ్రోన్ అస్త్రంతో భయం.. భయం

**అనంతపురం :** అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడానికి పోలీసులు డ్రోన్‌లను అస్త్రంగా వినియోగిస్తున్నారు. ముఖ్యంగా పట్టణాలు, నగరాల శివారు ప్రాంతాలపై ఫోకస్ పెట్టారు. తాజాగా అనంతపుం శివారులో పోలీస్ డ్రోన్లను చూసి పేకాటరాయుళ్లు పరుగులు పెట్టారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.అనంతపురం జిల్లా కేంద్రం శివారు ప్రాంతాల్లో అసాంఘీక కార్యకలాపాలు పెరిగిపోయాయి. బ్లేడ్ బ్యాచ్..గంజాయి గ్యాంగ్.. తాగుబోతులు ముఠా.. ఇలా ఎవరైనా సరే.. ఇకపై బహిరంగ ప్రదేశాల్లో ఓవరాక్షన్ చేస్తే కుదరదు. పోలీసులు.. డ్రోన్లతో మీ వైపు దూసుకువస్తున్నారు. అక్కడ తప్పించుకున్నా.. విజువల్స్ సాయంతో మిమ్మల్ని పసిగట్టి ఇంటికి వచ్చి మరీ తోలు తీస్తారు.డ్రోన్లతో తాగుబోతులకు, పేకాట రాయుళ్లకు దడ పుట్టిస్తున్నారు పోలీసులు. బహిరంగంగా లిక్కర్ లాగిస్తున్న వారిని హడలెత్తిస్తున్నారు. పేకాట దందాలకు చెక్ పెడుతున్నారు. అనంతపురం శివారు ప్రాంతాల్లో ఆకతాయుల ఆట కట్టించేందుకు డ్రోన్లు వినియోగిస్తున్నారు పోలీసులు.పొలాలు, బహిరంగ ప్రదేశాల్లో తాగేస్తున్న మందుబాబులకు దడ పుట్టిస్తున్నారు. గంజాయి మత్తులో జోగుతున్న వ్యక్తుల భరతం పడుతున్నారు. తాజాగా ఆకాశంలో నుంచి ఒక్కసారిగా దూసుకువచ్చిన డ్రోన్లను చూసి తాగుబోతులు, పేకాటరాయుళ్లు పరుగులు పెట్టారు. శివారు కాలనీల్లో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న.. నిందితులపై నాలుగు కేసులు నమోదు చేశారు. నేరాల నియంత్రణకు డ్రోన్ల సాయం తీసుకుంటున్నారు ఏపీ పోలీసులు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతున్నారు. మున్ముందు వణుకుపుట్టించేలా యాక్షన్ ఉంటుందంటున్నారు పోలీసులు.నిర్మానుష్య ప్రదేశాల్లో మద్యం సేవించడం, పేకాట ఆడటం వంటివి చేస్తున్నారు. వీటిపై పోలీసులు నిఘా పెట్టారు. శివారు ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా పోలీసుల నిఘా ఉంచారు. తాజాగా.. పోలీసుల డ్రోన్లను చూసి.. మందు బాబులు, పేకాటరాయుళ్లు పరుగులు పెట్టారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై నాలుగు కేసులు నమోదు చేశారు.కేవలం అనంతపురం జిల్లాలోనే కాదు ఇతర జిల్లాల్లోనూ పోలీసులు డ్రోన్లను వినియోగిస్తున్నారు. ఇటీవల అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం సొలభం పంచాయతీ దేగలరాయి ప్రాంతంలో.. గంజాయి సాగు చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. వెంటనే రంగంలోకి దిగిన జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్.. సిబ్బందితో కలిసి ఆ ప్రాంతానికి వెళ్లి తనిఖీ చేశారు. డ్రోన్‌ను ఆకాశంలోకి ఎగరవేసి గంజాయిని సాగు చేస్తున్నట్లు గుర్తించారు.

## స్వర్ణాంధ్ర విజన్-2047

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం ఉంచిన సంగతి తెలిసిందే. నీతి ఆయోగ్‌తో పాటు పలు ప్రతిష్ఠాత్మక సంస్థల భాగస్వామ్యంతో ఈ విజన్ డాక్యుమెంట్‌ను ప్రభుత్వం రూపొందిస్తోంది. ఇప్పటికే వివిధ ఏజెన్సీలు, పలువురు నిపుణులు, మేధావులతోపాటు 17 లక్షల మంది నుంచి విజన్ డాక్యుమెంట్‌పై సూచనలు, సలహాలను ఈ ప్రభుత్వం తీసుకుంది. అందరి అభిప్రాయాలు, ఆలోచనలను పరిశీలించిన ప్రభుత్వం వాటిని పరిగణలోకి తీసుకుంది. మరికొద్ది రోజుల్లో ఈ విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేయనుంది. స్వర్ణాంధ్ర విజన్ – 2047ను డిసెంబర్ 12వ తేదీన విద్యార్థులు, సామాన్య ప్రజల సమక్షంలో ఈ విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. అలాగే ఈ విజన్‌కు సంబంధించి ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు 10 సూత్రాలను ప్రకటించిన విషయం విధితమే. పేదరికం లేని సమాజం, ఉపాధి కల్పన, నైపుణ్యం– మానవవనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయంలో సాంకేతికత, అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు – బ్రాండింగ్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్... అనే ప్రధాన సూత్రాలు, లక్ష్యాల సాధన కోసం ఈ విజన్ డాక్యుమెంట్‌ను చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం రూపొందిస్తుంది.

ఈ లక్ష్యాలను సాధించేందుకు అనుసరించాల్సిన ప్రణాళికలను ఈ విజన్ డాక్యుమెంట్‌లో స్పష్టంగా ప్రభుత్వం పొందుపరిచింది. రాష్ట్రంతో పాటు జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయి వరకు అభివృద్ధి కోసం ఈ విజన్ డాక్యుమెంట్‌లను ప్రభుత్వం సిద్ధం చేస్తుంది.

మొత్తం 23 జిల్లాలతో ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్.. రాష్ట్ర విభజన కారణంగా 13 జిల్లాలకు పరిమితమై పోయింది. రాజధాని హైదరాబాద్ తెలంగాణకు వెళ్లిపోయింది. దీంతో ఏపీకి రాజధాని లేకుండా పోయింది. అంతే కాదు పలు సంస్థలు సైతం హైదర్బాబాద్‌లోనే ఉండిపోయాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, ప్రజలకు జీవనోపాధి, యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించింది. ఆ క్రమంలో విజన్ డాక్యుమెంట్ 2047కు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది

## ఏపీలో కూటమిపై వ్యతిరేకత మొదలైంది..

-మొదటిపేజీ తరువాయి

దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని విమర్శించే వారిపై తప్పుడు కేసులు పెడుతూ జైలుకు పంపుతున్నారని ఆరోపించారు. ఆరు నెలల్లోనే వైసీపీ పాలనను, కూటమి పాలనను ప్రజలు బేరిజు వేసుకుంటున్నారని అన్నారు.



వైసీపీ పాలన అందించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలు చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటి నుంచే కార్యకర్తలకు అండగా ఉండేందుకు అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తానని వెల్లడించారు. సంక్రాంతి తరువాత ప్రతి బుధ, గురువారాల్లో జిల్లాల్లోనే ఉంటానని ప్రకటించారు. ప్రజలను ప్రలోభాలకు గురిచేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబుకు రాబోయే ఎన్నికల్లో సింగిల్ డిజిట్‌కే పరిమితం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఫీజులు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. రాజకీయ పార్టీలకు కష్టాలు రావడం సహజమేనని వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ప్రజల్లో వైసీపీపై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచుకునేలా నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని కోరారు.

### వైఎస్ జగన్ సంచలన నిర్ణయం.. ప్రతి బుధ, గురువారాలు కార్యకర్తలతో భేటీ!

వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. గత ఎన్నికల్లో ఘోర పరాజయం కావడంతో పార్టీ బలపేతంపై ఫోకస్ చేసిన ఆయన.. క్షేత్రస్థాయిలో అన్ని జిల్లాలను పర్యటించాలని నిర్ణయించుకున్నారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి కృష్ణా జిల్లా నేతలతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఈ భేటీలోనే జిల్లాల పర్యటనపై తన నిర్ణయాన్ని ప్రకటించారు. సంక్రాంతి తర్వాత నుంచి జిల్లాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. ప్రతి బుధ, గురువారాలు జగన్ కార్యకర్తలతోనే గడపనున్నారు. ఆ సమయంలో పార్టీ బలోపేతానికి కార్యకర్తల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించనున్నారు. ఇందుకోసం రోజుకు 3 నుంచి 4 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించే అవకాశం ఉంది. అలాగే ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలోనూ జగన్ సమీక్షలు నిర్వహించనున్నారు.

## దూకుడు పెంచిన సిట్...

**తిరుమల :** తీవ్ర దుమారం లేపిన తిరుమల లడ్డూ ఇష్యూపై స్పెషల్ సిట్ దర్యాప్తు స్టార్ చేస్తోంది. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలపై సోదాలు కంటిన్యూ అవుతున్నాయి. పూర్తిస్థాయి విచారణ చేపట్టేందుకు రంగంలోకి దిగారు అధికారులు. సిట్ కోసం తిరుపతి భూదేవి కాంప్లెక్స్ లో తాత్కాలిక కార్యాలయం ఏర్పాటు చేశారు.సిట్ అధికారులు నాలుగు టీమ్లుగా ఏర్పడి విచారణ చేస్తున్నారు. నెయ్యి సప్లై చేసిన ఏఆర్డెయిరీ ఫుడ్స్ను సిట్ సభ్యులు పరిశీలించనున్నారు. అలాగే తిరుమలలో లడ్డూ పోటు, లడ్డూ సెంటర్ల పరిశీలనతో పాటు..లడ్డూ తయారుచేసే వారిని కూడా ప్రశ్నించే అవకాశం ఉందంటున్నారు. పూర్తి విచారణ తర్వాత సీబీఐ డైరెక్టర్కు సిట్బృందం రిపోర్ట్ ఇవ్వనుంది.తిరుమల లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో కల్తీ జరిగినట్లు ఔఆఆః రిపోర్ట్లో బయటపడిన అంశంపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ దర్యాప్తు చేస్తుంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ నుంచి ఇద్దరు అధికారులతో పాటు రాష్ట్రం నుంచి ఇద్దరు, ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి మరో అధికారి ప్రత్యేక బృందంలో నియమితులయ్యారు.టీమ్‌లో మొత్తం నలుగురు డీఎస్పీలుండగా వారిలో ముగ్గురి ఆధ్వర్యంలో సిబ్బంది మూడు బృందాలుగా ఏర్పడ్డారు. ఒక టీమ్ వైష్ణవి డెయిరీకి, మరో టీమ్ తమిళనాడులోని దిండుగల్కు చెందిన ఏఆర్డెయిరీకి, ఇంకోటి చెన్నైలోని ఎస్ఎంఎస్ల్యాబ్ కు వెళ్లాయి. టీటీడీకి కల్తీ నెయ్యి సప్లై చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏఆర్డెయిరీ..తాము పంపిన నెయ్యి నాణ్యమైనదిగా చెప్తూ ాటూ ల్యాబ్ సర్టిఫికెట్ను సమర్పించడంతో సిట్ బృందం దానిపై దృష్టి పెట్టింది.ఏఆర్డెయిరీ నెయ్యి నాణ్యతపై ఆ ల్యాబ్ఇచ్చిన సర్టిఫికెట్నిజమా.? కాదా.? నెయ్యి నాణ్యతను ఎలా సర్టిఫై చేశారు.? ల్యాబ్లో క్వాలిటీ చెకింగ్ ఎక్స్పర్ట్స్ ఉన్నారా.? లేదా.? అని ఆరా తీస్తున్నారట. ఏఆర్డెయిరీ నెయ్యి నాణ్యతను పరీక్షించి, క్వాలిటీ సర్టిఫికెట్ఇచ్చిన ఎక్స్పర్ట్స్ వివరాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. సిట్కీలక అధికారులు ఎంట్రీ ఇచ్చాక దర్యాప్తు మరింత లోతుగా జరిగే అవకాశం ఉందంటున్నారు.వైష్ణవి డెయిరీ, ఏఆర్ డెయిరీలో తనిఖీలు చేపట్టాయి సిట్ టీమ్స్. ఈ రెండు డెయిరీల కెపాసిటీపై ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఆ డెయిరీలు ఎప్పుడు ఏర్పాటయ్యాయి.? వాటికి ఎన్ని చిల్లింగ్ సెంటర్లు ఉన్నాయి.? వాటి నెయ్యి ఉత్పత్తి సామర్థ్యం ఎంత.? పాలు ఎక్కడి నుంచి సేకరిస్తున్నారనే దానిపై వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. టీటీడీకి ఈ డెయిరీలే స్వయంగా నెయ్యి తయారు చేసి సరఫరా చేస్తున్నాయా లేక ఇతర డెయిరీల నుంచి సేకరించి పంపుతున్నాయా? అనే కోణాల్లో దర్యాప్తు జరుగుతోందట. రెండు డెయిరీల రికార్డులు పరిశీలించి పలు డాక్యుమెంట్స్ స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం.స్పెషల్ సిట్ దర్యాప్తుతో మళ్లీ హడావుడి కనిపిస్తోంది. ఏపీ ప్రభుత్వం వేసిన సిట్ మీద ఆరోపణలు రావడం..అంతలోనే సుప్రీంకోర్టులో విచారణ జరగడంతో..స్పెషల్ సిట్ ఫామ్ అయింది. అయితే కల్తీ వ్యవహారం విషయంలో స్పెషల్ సిట్ అధికారులు ఏం తేలుస్తారానేది ఇంట్రెస్టింగ్గా మారింది. తీవ్ర దుమారం లేపి సుప్రీంకోర్టు తీర్పు తర్వాత సైలెంట్ అయిపోయిన ఈ ఇష్యూ మళ్లీ స్పెషల్ సిట్ రిపోర్టుతో హాట్ టాపిక్ అయ్యే అవకాశం ఉంది.రాజకీయ అంశాలతో ముడిపడి ఉన్న వివాదం కావడంతో స్పెషల్ సిట్ దర్యాప్తు అటు టీటీడీ అధికారుల్లోనూ..ఇటు పొలిటికల్గానూ చర్చనీయాంశం అవుతోంది. అయితే ప్రత్యేక దర్యాప్తు అధికారులు మాత్రం హడావుడి లేకుండా తమ పని తాము చేసుకుంటూ పోతున్నట్లు తెలుస్తోంది. ఇంకా సిట్ టీమ్లో ఉన్నతస్థాయి అధికారులు రంగంలోకి దిగితేదని..ఆ తర్వాత వరుస పెట్టి విచారణలు ఉంటాయంటున్నారు. పూర్తిస్థాయి దర్యాప్తు స్టార్ట్ అయితే ఎవరెవరిని విచారిస్తారనేది ఉత్కంఠ రేపుతోంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.